**విలేఖరులు కావలెను**

నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.

**సెల్: 9393949345**



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ,
(ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 256 విశాఖపట్నం, 30 జూలై 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని

అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం ఈ రోజున చెన్నై లో జరుగగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ కార్యక్రమాని కి హాజరు అయ్యారు. ఈ సందర్భం లో పాలుపంచుకొన్న వారి లో తమిళ నాడు గవర్నరు ఆర్.ఎన్. రవి, తమిళ నాడు ముఖ్యమంత్రి ఎమ్.కె. స్టాలిన్ లతో పాటు కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ కూడా ఉన్నారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, పట్టాలను అందుకొన్న విద్యార్థుల ను అభినందించారు. "శుక్రవారం జరుగుతున్న అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవంలో పట్టభద్రులు అవుతున్న వారు అందరికి ఇవే అభినందనలు. మీరు మీ యొక్క మనస్సుల లో మీకంటూ ఒక భవిష్యత్తు ను ఇప్పటికే సంకల్పించుకొని ఉండి ఉంటారు. ఈ కారణం గా, నేటి రోజు కార్యసిద్ధుల కు సంబంధించినటువంటి దినం మాత్రమే కాదు, ఇది ఆకాంక్ష ల దినం అని కూడా చెప్పాలి", అని ఆయన అన్నారు. వారి ని రేపటి రోజు నాయకులు గా ప్రధాన మంత్రి పేర్కొంటూ, విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు చేసిన త్యాగాల ను గురించి, అలాగే విశ్వవిద్యాలయం లోని అధ్యాపక సిబ్బంది మరియు అధ్యాపకేతర సిబ్బంది అందించినటువంటి సమర్థన ను గురించి కూడా ప్రస్తావించారు.

ప్రధాన మంత్రి 125 సంవత్సరాల క్రితం మద్రాసు గా వ్యవహారం లో ఉన్న ప్రాంతం లో భారతదేశ యువత సమక్షం లో నిలచిన అవకాశాల ను గురించి స్వామి వివేకనంద గారు ఆడిన మాటల ను గుర్తు కు తెచ్చుకొన్నారు. "యావత్తు జగత్తు భారతదేశం యొక్క యువతకేసి ఆశ గా చూస్తున్నది. ఎందుకంటే మీరు దేశాని కి వృద్ధి



తాలూకు చోదక శక్తులు గా ఉన్నారు, మరి భారతదేశం ప్రపంచం యొక్క వృద్ధి కి చోదక శక్తి గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

అన్నా యూనివర్సిటీ తో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కు ఉన్న అనుబంధాన్ని కూడా ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు. "ఆయన ఆలోచన లు, ఆయన బోధించిన విలువ లు మీకు ఎల్లప్పటికీ ప్రేరణ ను అందిస్తూ ఉండు గాక", అని ప్రధాన మంత్రి అన్నారు.

కోవిడ్-19 మహమ్మారి ని ఇదివరకు ఎన్నడూ ఎరుగనిది అని ప్రధాన మంత్రి అన్నారు. అది వంద సంవత్సరాల కాలం లో ఒకసారి విరుచుకు పడేటటువంటి సంక్షోభం. అటువంటిది తలెత్తినప్పుడు ఏమి చేయాలి? అనేది ఎవరికీ తెలియదు. అది ప్రతి ఒక్క దేశాని కి పరీక్ష గా నిలచింది. గడ్డు స్థితులు అనేవి మన లోని సామర్థ్యాన్ని బయటపెడతాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం తనకు తెలియని దాని కి ఎంతో విశ్వాసం తో ఎదురొడ్డి నిలబడింది. ఇందులో శాస్త్రవేత్తలు, ఆరోగ్య సంరక్షణ రంగం లోని వృత్తి నిపుణులు మరియు సామాన్య ప్రాజానీకం యొక్క పాత్ర ధన్యవాదాలు పలకడాని కి అర్హమైంది గా ఉంది. ఫలితం గా భారతదేశం లో ప్రతి ఒక్క రంగం ఒక సరికొత్త చైతన్యం తో తొణికిసలాడింది అని ఆయన అన్నారు. పరిశ్రమ, పెట్టుబడి, నూతన ఆవిష్కరణ లు, అంతర్జాతీయ వ్యాపారం.. ఇవి అన్నీ భారతదేశం అగ్ర భాగాన నిలచేటట్లుగా దోహదపడుతున్నాయి అని ఆయన అన్నారు. కిందటి సంవత్సరం లో భారతదేశం ప్రపంచం లోకెల్లా రెండో అతి పెద్ద మొబైల్ ఫోన్ తయారీదారు గా లెక్క కు వచ్చింది అని ప్రధాన మంత్రి అన్నారు. నూతన ఆవిష్కరణ అనేది జీవన విధానం గా మారిపోతున్నది. కేవలం 6 సంవత్సరాల కాలం లో గుర్తింపు పొందిన అటువంటి స్టార్ట్-అప్స్ సంఖ్య 15,000 శాతం మేరకు వృద్ధి చెందిందని ఆయన అన్నారు. కిందటి సంవత్సరం లో భారతదేశం ఇది వరకు ఎన్నడూ లేనంతగా 83 బిలియన్ డాలర్ లకు పైచిలుకు ఎఫ్ డిఐ ని అందుకొంది అని ప్రధాన మంత్రి తెలిపారు. మన స్టార్ట్-అప్స్ సైతం మహమ్మారి అనంతర కాలం లో అపూర్వమైనటువంటి స్థాయి లో నిధుల ను అందుకొన్నాయి. వీటన్నింటికీ మించి, అంతర్జాతీయ వ్యాపారం పరం గా చూస్తే భారతదేశం యొక్క స్థానం ఇంత వరకు ఎన్నడూ లేనంతటి ఉత్తమమైన స్థాయి లో ఉన్నది అని ప్రధాన మంత్రి అన్నారు.

సాంకేతిక విజ్ఞానం ముందు వరుస లో నిలచి అంతవరకు ఉన్న స్థితి ని గణనీయం గా మార్చి వేస్తున్నటువంటి కాలం లో, మూడు ముఖ్యమైన అంశాలు భారతదేశాని కి అనుకూలం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. వీటిలో ఒకటో అంశం సాంకేతిక విజ్ఞానం పట్ల మక్కువ ఉండడం. సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడం లో సౌకర్యం తాలూకు భావన అంతకంతకు పెరుగుతున్నది. నిరుపేద లు సైతం దీనిని అక్కున చేర్చుకొంటున్నారు అని ఆయన అన్నారు. "ఇక రెండో అంశం ఏమిటి అంటే

(మిగతా 2లో)

## నేషనల్ కేన్సర్ గ్రిడ్‌ను ప్రారంభించిన విడదల రజని



గాజువాక, (విశాఖ సమాచారమ్): నేషనల్ కేన్సర్ గ్రిడ్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి విడదల రజని ప్రారంభించారు. శుక్రవారం ఉదయం అగనంపూడి లో గల హెూమీ బాబా కేన్సర్ ఆసుపత్రి మరియు రీసెర్చి సెంటర్



ను సందర్శించారు. కేన్సర్ కు సంబందించి అందిస్తున్న వైద్య సేవల గురించి రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె రోగులతో మాట్లా డుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల ను అందించడంలో ఆసుపత్రి వర్గాలు ఏవిదంగా స్పందిస్తు న్నారన్న విషయం పై అడిగి తెలుసుకున్నారు. హెూమీ బాబా కేన్సర్ ఆసుపత్రి కేన్సర్ వ్యాధికి సంబం దించి వైద్య సేవలు ఎంతో అద్భ తంగా అందిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రికి కేన్సర్ రోగులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాజువాక శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీషా, ఎ.పి. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ జి.ఎస్.నవీన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.కె.విజయలక్ష్మి, హెూమీ బాబా ఆసుపత్రి ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలలో "స్పందన" రికార్డుల నిర్వహణపై మేయర్ అసహనం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సచివాలయంలో "స్పందన" రికార్డుల నిర్వహణ సరిగా లేదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కార్యదర్శుల పై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె 6వ జోన్, 88వ వార్డు పరిధిలోని నరవ, కోటనరవలోని 399, 404 సచివాలయాలను వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, జోనల్ కమిషనర్ సింహాచలంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను పరిశీలించారు. ముఖ్యంగా "స్పందన" రికార్డులను పరిశీలించగా వాటి నిర్వహణ సరిగా లేనందున సచివాలయల కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశం లోనే ఎక్కడా లేని

(మిగతా 2లో)

## పూడిమడక సముద్రంలో డైట్ విద్యార్థుల మునక



మృతుడు జి.పవన్

(ప్రత్యేక ప్రతినిధి): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక సముద్రతీరానికి అనకాపల్లిలోని డైట్ కళాశాల విద్యార్థులు11 మంది వెళ్ళగా, 7గురు సముద్రంలోనికి దిగారు వీరిలోఒకరు మృతి,మరొకరికి అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్స. మరో అయిదుగురు విద్యార్థులు గల్లంతు. పూడిమడక సముద్రతీరంలో గల్లంతైన విద్యార్థులలో యశ్వంత్ (నర్సీపట్నం) జగదీష్ (గోపాలపట్నం) సతీష్(గుంటూరు) గణేష్(చూచుకోండ) చందు (యలమంచలి) ఉన్నారు.

(మిగతా 2లో)

## ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించండి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని జివిఎంఐ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ నగర ప్రజలకు సూచించారు. శుక్రవారం "డ్రై డే" సందర్భంగా 2వ జోన్, 10వ వార్డు పరిధిలోని ఆదర్శ నగర్, సుందర నగర్, వివేకానంద నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, పరిసరాలు పొడిగా వుంచుకోవాలని, ఇంటి సమీపంలో టైర్లు, ఖాళీ సీసాలు, వ్యర్థాలు లేకుండా చూడాలని, పూల

(మిగతా 2లో)

## ఇది అన్నివర్గాల సంక్షేమ ప్రభుత్వం.. కాపు నేస్తం అందులో భాగమే!



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాపులతో పాటు ప్రతీ సామాజికవర్గ సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం తమదని, మేనిఫెస్టోలో చెప్పకపోయినా వైఎస్సార్ కాపు నేస్తం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మూడు లక్షల మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి ఇవాళ నేరుగా డబ్బు జమ చేయడం దేవుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నా అని ఆయన అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో జరిగిన వైఎస్సార్ కాపు నేస్తం నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన

(మిగతా 2లో)

## విశాఖ ఉక్కుకు ఉత్తమ ఎగుమతి దారు అవార్డు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అతుల్ భట్, సీఎండీ, ఆర్ఐఎన్ఎల్, ఆర్ఐఎన్ఎల్ యొక్క ఇంటర్నేషనల్ ట్రేడ్ డివిజన్ (ఎగుమతుల విభాగం) ఎగుమతి ఎక్సలెన్స్‌కు ప్రతిష్టాత్మకమైన స్టార్ పెర్ఫార్మెన్స్ అవార్డుతో ప్రదానం చేయబడినందుకు ప్రశంసించారు. అతుల్ భట్, డైరెక్టర్ (కమర్షియల్) డికె మొహంతితో కలిసి ఆర్ఐఎన్ఎల్ యొక్క అంతర్జాతీయ వాణిజ్య విభాగం అధికారులతో జరిగిన పరస్పర చర్చ సందర్భంగా, అంతర్జాతీయ మార్కెట్‌లో తన ఉనికిని మెరుగుపరచుకోవడానికి ఆర్ఐఎన్ఎల్ యొక్క అంతర్జాతీయ వాణిజ్య విభాగం (ఎగుమతుల విభాగం) చేపడుతున్న నిరంతర కార్యక్రమాలను అభినందించారు. .

ఆర్ఐఎన్ఎల్/విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ యొక్క ఇంటర్నేషనల్ ట్రేడ్ డివిజన్ (ఐటిడి)కి సదరన్ రీజనల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఐరన్ అండ్ స్టీల్ - లార్జ్ ఎంటర్‌ప్రైజ్ విభాగం లో రోల్డ్, డ్రాన్ అండ్ ఫోల్డెడ్ ప్రొడక్ట్స్ విభాగంలో ఎక్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ కోసం ఇఇపిసి) స్టార్ పెర్ఫార్మెన్స్ అవార్డును 2018-19 సంవత్సరానికి గాను అందుకుంది.

భారతదేశం ఇటీవల చీఫ్ జనరల్ మేనేజర్ (ఎంకెటిజి.) ఐ/సి ఎం సత్యానందం మరియు జనరల్ మేనేజర్ (ఎంకెటిజి.)- ఐ/సి- ఐటిడి ప్రశాంత్ సాగర్ ఈ అవార్డును విశాఖ ఉక్కు కర్మాగారం తరపున గౌరవనీయులైన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై గారి నుంచి బెంగళూరు లో అందుకున్నారు

ఈ ప్రతిష్టాత్మక అవార్డు అంతర్జాతీయ వాణిజ్యంలో గణనీయంగా రాణించి, మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం రెండు సంవత్సరాలలో నిర్దిష్ట కనీస ఎగుమతి పనితీరును విజయవంతంగా సాధించిన ఏ సంస్థకైనా అందజేయబడుతుంది. ఆర్ఐఎన్ఎల్ యొక్క ఉత్పత్తులకు వాటి అద్భుతమైన నాణ్యత మరియు డెలివరీ షెడ్యూల్ కోసం అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యంత ప్రసిద్ధి చెందాయని గమనించవచ్చు.

ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ (ఎంకెటిజి.)- ఐ/సి ఎం సత్యానందం మరియు జనరల్ మేనేజర్ (ఎంకెటిజి.)- ఐ/సి ఎం -ఐటిడి ప్రశాంత్ సాగర్ మరియు ఆర్ఐఎన్ఎల్ యొక్క ఐటిడి విభాగానికి చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆగస్టు 2,3 తేదీలలో బీసీల డిమాండ్లపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా



న్యూఢిల్లీ: ఆగస్టు 2,3 తేదీలలోబీసీల డిమాండ్లపై ఢిల్లీ జంతర్ మంతర్ లో జరుగుతున్న కార్యక్రమానికి ఎంపీలు హాజరూ కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కరివేణుమాధవ్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ ,తలారి రంగయ్య , శ్రీ రెడ్డి రెడ్డప్ప, మాధవి, మొదలగు ఎంపీలను ఆహ్వానించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 2 3 తేదీల్లో జరుగుతున్న ఈ క్రింది డిమాండ్లపై జరుగు ధర్నా కార్యక్రమానికి అన్ని పార్టీలు ఎంపీలు హాజరై మద్దతు పలుకాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్,బీసీ ఉద్యోగుల ప్రమోషన్ల లో రిజర్వేషన్లు,బీసీ జన గణన కోసం కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ మొదలగు డిమాండ్లపై జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు హాజరు కావాల్సిందిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ భవన్లో ఆహ్వానం పలికారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్లక వెంగళరావు యాదవ్, మహిళా అధ్యక్షురాలు యాలగాల నూకాలమ్మ ఆద్వర్యం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


**WANTED**
**ADVERTISEMENT FRANCHISEES**
**VISAKHA SAMACHARAM**
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important
TOWNS & CITIES ALL OVER INDIA.

**ACTIVITIES**
* Advertisements * Real Estate
* Solar Connections * Event Managements * Matrimony
* Ayurvedic Medicines
* Special Traditional Sweets
* Cultural Events

**Investment : Rs/- 2,00,000/-**

**Attractive Revenue Assured**

*Interested Persons only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp*

## హుండీలలో లక్షకు పైగా చోరీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దసపల్లా హెూటల్ సమీపంలో కుమ్మరి వీధిలో దొంగల హల్చల్ కుమ్మరి వీధిలో దేవాలయం మసీదు లో ఉన్న డబ్బులు దొంగతనం.శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారు ఆలయం హుండీ లో ఉన్న డబ్బులు సుమారు 70000 దొంగతనం అయినట్టు స్థానికులు తెలిపారు. కుమ్మరి వీధిలో ముస్లిమ్స్ ఆరాధించుకొనే ఘౌస్-ఇ-ఆజం నిషాని (జండా చెట్టు) హుండీలో 20,000 దొంగతనం అయినట్టు తెలిపారు. అమ్మవారు ఆలయంలో దర్గాలో సుమారు లక్ష రూపాయలు చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఆలయం ఉన్న దొంగలు చోరీ చేసిన తీరు పోలీసులకు సవాలుగా మారింది.దొంగతనం చేసే తీరు పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది.ఇనుపరాడ్డు తో హుండీని పగలగొట్టినా చు ట్టుప్రక్కలవారికి కనీసం మెలకువ రాకపోవడం నిందుతులు ఎంత తెలివిగా ఈ దొంగతనం చేశారో అర్ధమౌతుంది.ఆలయం ఆవరణలో నిందుతులు మద్యం సేవిస్తూ హుండీ పగలగొట్టిమరీ వెళ్లడం మరింత ఆశ్చర్యం... ఎం ఆర్ పేట పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టి నిందుతులను తొందరలో పట్టుకుంటామని తెలిపారు.

## జూ లో ఆకతాయిల ఆగడాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్ లో వన్యప్రాణులపై ఆకతాయిల ఆగడాలు చెలరేగిపోతున్నాయి. జూ అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తూ . ఈ నెల మొదటి వారంలో జూ పార్కుకు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రవేశించి జూలో ఉన్న అడవి పందుల ఎంక్లోజర్ లోనికి వెళ్లి అడవి పందులను టీజ్ చేసి వాటి యొక్క స్వేచ్ఛకు భంగం కలిగించారని సెల్ ఫోన్లో చిత్రీకరించిన వీడియోను ఇన్స్టాగ్రామ్లో అప్లోడ్ చేసారని జూ అధికారులు ఆరిలోవ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసారు . ఈ మేరకు ఆరిలోవ పోలిస్ స్టేషన్ లో శుక్రవారం దీనిపై విలేకరుల సమావేశాన్ని సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 3 తేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఐదుగురు వ్యక్తులు జూపార్క్ వెళ్లినట్లు జూ సిబ్బంది ఎవరూ లేని సమయంలో జూలో ఉన్న అడవి పందులను , తాబేళ్లు ఎన్ క్లోజర్ లోనికి దిగి వీడియో తీసి ఇన్స్టాగ్రామ్లో అప్లోడ్ చేసినట్లు తెలిపారు .అడవి పందులను టీజ్ చేసిన ఐదుగురు వ్యక్తులను ఆరిలోవ పోలీసులు చాకచక్యంగా ట్రేడ్ చేసి వారిని విచారించగా వారు మారికవలస న్యూ బిల్డింగ్ కు చెందిన వారిగా గుర్తించి వారిని అదుపులోనికి తీసుకున్నమని అదేవిధంగా ఐదుగురు సెల్ ఫోన్ ను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ అప్పారావు , జూ అసిస్టెంట్ క్యూరేటర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గం నర్సిం గిబిల్లి గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందికి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి అమర్నాథ్ నర్సింగిబిల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించి, అక్కడి వాలంటీర్లు, అధికారులతో మాట్లాడారు. తమ తమ ప్రాంతంలో జరిగే ప్రతీ అభివృద్ధి కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని మంత్రి అమర్నాథ్ వాలంటీర్లకి సూచించారు. ప్రజా ప్రతినిధులకు తెలియకుండా నిర్ణయాలు తీసుకోవద్దని, గ్రామాల్లో సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు. ప్రతీ వాలంటీర్ తో అమర్నాథ్ వ్యక్తిగతంగా మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరంతా డ్రైనేజీ, తాగునీటి కుళాయిలు లేకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఈ రెండు సమస్యల శాశ్వత పరిష్కారానికి ఆగస్టు 10వ తేదీ నాటికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారానికి యేయే నిధులు ఖర్చు చేయాలన్న విషయంపై అమర్నాథ్ అధికారులతో చర్చించారు.

ఆ భూమిని పరిశీలిద్దాం!

%ఇదిలా వుండగా నర్సింగిబిల్లి ప్రాంతంలో శాశ్వత గృహాలు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం సుమారు ఏడు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసింది. అయితే ఆ స్థలం కొండపై వున్నందున లబ్ధిదారులు అక్కడికి వెళ్లడానికి మందుకు రావడం లేదని స్థానిక నాయకులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్.ఆర్.ఓ సుధాకర్ ను పిలిచి ఆ స్థలానికి సంబంధించిన వివరాలు అడిగారు. ఎకరా సుమారు 25 లక్షలు ఇచ్చి కొనుగోలు చేశామని ఎమ్.ఆర్.ఓ సమాధానం చెప్పారు. అక్కడ అంత పెద్ద మొత్తం చెల్లించి ఎందుకు కొనుగోలు చేయాల్సి వచ్చింది? అని ప్రశ్నించారు. దీనిపై, ఎమ్.ఆర్.ఓ నుంచి సంతృప్తికర సమాధానం రాకపోవడంతో శనివారం స్వయంగా వెళ్లి ఆ భూమిని పరిశీలించాలని అమర్ నాథ్ నిర్ణయించారు. వొకవేళ ప్రభుత్వ ఖర్చుతో ఇళ్లు నిర్మించి ఇస్తే వెళ్లడానికి లబ్ధిదారులు సిద్ధంగా వున్నారా లేదా తెలుసుకోవాలని అమర్ నాథ్ అధికారులను ఆదేశించారు.

**రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన**

అంతకుముందు మంత్రి అమర్నాథ్ వెదురుపర్తి గ్రామంలో సుమారు కోటి 41 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కసింకోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మలసాల కిషోర్ , రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమనాయుడు, సర్పంచ్ కోన అరుణ నాగేశ్వరరావు, స్కూల్ చైర్మన్ సేనాపతి నాగలక్ష్మి బాబురావు,%ఖ జ జ% సత్యనారాయణ, సేనాపతి నారాయణరావు,, కోన సోమునయుడు, మజ్జి గణేష్, మజ్జి ప్రకాష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 30-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : శు. విదియ రా. 03.00
నక్షత్రం : ఆశ్లేష మ. 12.10 వ.
వర్జ్యం : రా. 01.13 ల 02.57 వ.



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607

## నేడు ఎన్టీఆర్ పాటలతో శత గళ స్వరార్చన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని 100 మంది గాయనీ గాయకులతో శత గళ స్వరార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ సన్ మూర్తి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గాయనీ గాయకులతో లిమ్కా రికార్డు కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని గీతాలను నిర్విరామంగా గాయకులు ఆలపించనున్నటు తెలిపారు.

## మారుమూల గ్రామాలకూ 4జి విస్తరణ



రైల్వే, కమ్యూనికేషన్ల మంత్రి అశ్వినీ వైష్ణవ్.

**విజయవాడ, (పీఐబీ):** డిజిటల్ వ్యవస్థ అందరికీ అందుబాటు, అనుసంధానం అనేది ప్రభుత్వం 'అంత్యోదయ' దార్శనికతలో అంతర్భాగం. 5 రాష్ట్రాల్లోని 44ఆశావహ జిల్లాల్లోని ఇంకా అమలుకు నోచుకోని 7,287 గ్రామాలలో 4జి మొబైల్ సేవలను అందించే ప్రాజెక్ట్ను ప్రభుత్వం గత సంవత్సరం ఆమోదించింది.

2021లో తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ పథకాలను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ యంత్రాంగానికి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అమలుకై నిర్దేశించిన గ్రామాల్లో 4జి మొబైల్ సేవలను అమలుపరచాలన్న నిర్ణయాన్ని కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదించింది. దీని మొత్తం ఖర్చు రూ. 26,316 కోట్లు.

ఈ ప్రాజెక్ట్ మారుమూల, దూర ప్రాంతాల్లోని 24,680ఎంపిక చేసిన గ్రామాలకు 4జి మొబైల్ సేవలను విస్తరిస్తుంది. పునరావాసం, కొత్త-స్థావరాల ఏర్పాటు వంటి విశేష సందర్భాల్లో , ఇప్పటికే ఉన్న ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవడం పై 20% అదనపు గ్రామాలను చేర్చడానికి ఈ ప్రాజెక్ట్ లో భాగంగా నిబంధనల్లో వెసులుబాటును కలిగి ఉంది. ప్రస్తుతం 6,279 గ్రామాలలో 2జి లేదా3జి సేవలు మాత్రమేఅందుబాటులో ఉన్నాయి.ఈ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో 4జి స్థాయి డిజిటల్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు .

ఈ ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్కార్యక్రమాల్లో భాగంగా 4జి సాంకేతికత తో బిఎస్ఎన్ఎల్ ద్వారా అమలు అవుతుంది. దీనికి యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ ద్వారా నిధులు సమకూరుతున్నాయి. ఇందులో మూలధన వ్యయంతో పాటు నిర్వహణ వ్యయం కలిపి మెత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 26,316 కోట్లు.

బిఎస్ఎన్ఎల్ ఇప్పటికే ఆత్మనిర్భర్ భారత్ కింద దేశవ్యాప్తంగా 4జి టెక్నాలజీ సేవలను అమలు చేసే ప్రక్రియలో ఉంది, ఇది ఈ ప్రాజెక్ట్లో కూడా అమలు అవుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సేవలను మరింత మెరుగ్గా అందించాలనే ప్రభుత్వ దార్శనికతకు ఈ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ప్రాజెక్ట్ మొబైల్ బ్రాడ్బ్యాండ్ ద్వారా వివిధ ఇ-గవర్నెన్స్ సేవలు, బ్యాంకింగ్ సేవలు, టెలి-మెడిసిన్, టెలి-ఎడ్యుకేషన్ మొదలైన వాటి డెలివరీని ప్రోత్సహిస్తుంది, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల్ని సృష్టిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 3302 గ్రామాలు ఈ పథకానికి ఎంపిక అయ్యాయి. వీటిలో అత్యధికంగా విశాఖ జిల్లా 2189 గ్రామాలతో మొదటి స్థానంలో ఉండగా తూర్పుగోదావరి 715 గ్రామాలతో తరువాత స్థానంలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా ఎంపి క ఐన గ్రామాలు

అనంతపురము 4, చిత్తూరు 68, తూర్పు గోదావరి 715, గుంటూరు 3, కృష్ణ 2, కర్నూలు 4, ప్రకాశం 35, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు 2, శ్రీకాకుళం67, విశాఖపట్నం 2189, విజయనగరం 76, పశ్చిమ గోదావరి 93, వై.ఎస్.ఆర్. 4 4 , మొత్తం ఎంపికైన గ్రామాలు 3302.

## శిష్ట కరణాలను ఓబీసీలో చేర్చే బాధ్యత మాది



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఓబీసీ జాబితాలో శిష్ట కర్ణాల చేర్చాలని కోరుతూ ఓబీసీ సాధన కు వీలుగా ప్రయత్నాలను మరింత వేగవంతం చేసేందుకు ఏపీ శిష్ట కరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ కంటి మహంతి అనుషా శశిధర్ పట్నాయక్ శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి కి ఓబీసీ జాబితాలో శిష్ట కర్ణాల చేర్చాలని కోరుతూ ఆమె చేతుల మీదుగా వినతి పత్రం. అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణాలు సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కె. మహంతి పాల్గొని , ఓబీసీ సాధనే లక్ష్యంగా శిష్టకరణా లను సమాయత్తపరిచేందుకు మరియు పార్టీలకు కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వర్యులు వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన శిష్టకరణ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి లబ్ది పొందే విధంగా ప్రజల్లోకి ఇంకా చెరువుగా మరిన్ని పథకాలను తీసుకెళ్లే విధంగా త్వరలో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు చైర్పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ మరియు ఏపీ స్టేట్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కె. మహంతి సజ్జల రామకృష్ణా రెడ్డి కి వివరించారు. సజ్జల సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ముఖ్య బస్సు యాత్ర చేపడుతున్న అందుకు కార్పొరేషన్ ఛైర్పర్సన్ ని మరియు రాష్ట్ర సంఘం అధ్యక్షులు మహంతి ని అభినందిస్తూ శిష్ట కర్ణాల అభ్యున్నతికి ప్రభుత్వం తరపున సహాయసహకారాలు ఎల్లవేళలా అందుతాయని హామీ ఇచ్చారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని

అది నష్టభయాన్ని భరించే వారి పట్ల విశ్వాసం ఉండడం. ఇంతకు ముందు నలుగురు గుమికూడే సందర్భాలు తటస్థించినప్పుడు ఒక యువకుడు గాని, లేదా ఒక యువతి గానీ తాను ఒక నవపారిశ్రామికవేత్త ను అని పరిచయం చేసుకోవడం అంటే అది ఎంతో కష్టం గా ఉండేది. 'జీవితం లో స్థిరపడు' అని వారి తో ప్రజలు అనే వారు. ఇక్కడ జీవితం లో స్థిరపడటం అంటే నెల తిరిగేసరికల్లా జీతం వచ్చే ఉద్యోగాన్ని సంపాదించుకోమని అర్థం అని ప్రధాన మంత్రి వివరించారు. మూడో అంశాన్ని గురించి ఆయన చెప్తూ- సంస్కరణ పట్ల మొగ్గు చూపే స్వభావం అలవడిందన్నారు. ప్రధాన మంత్రి ఇంకా ఇలా మాట్లాడారు.. "మునుపు ఒక బలమైన ప్రభుత్వం అంటే అది ప్రతి ఒక్క విషయాన్ని మరియు ప్రతి ఒక్కరి ని అదుపు లో ఉంచాలి అనేటటువంటి అభిప్రాయమంటూ ఉండేది. కానీ మేం దీనిని మార్చాం. ఒక శక్తివంతమైన ప్రభుత్వం అన్నిటిని గాని, లేదా అందరి ని గాని కట్టడి చేయదు. అది జోక్యం చేసుకోవాలి అనేటటువంటి వ్యవస్థ లోని ఆవేశాని కి పగ్గం వేస్తుంది. ఒక పటిష్టమైన ప్రభుత్వం ఆంక్షల ను విధించేది కాకుండా ప్రతిస్పందన పూర్వకమైంది గా ఉంటుంది. ఒక బలమైన ప్రభుత్వం ప్రతి రంగం లోకి చొరబడి పోదు, అది తనకు తాను పరిమితి ని విధించుకొంటుంది. అంతేకాకుండా ప్రజల లోని ప్రతిభ పాటవాల కు అవకాశాల ను కల్పిస్తుంది" ఆయన విడమరచి చెప్పారు. "ఒక బలమైన ప్రభుత్వం యొక్క చేవ అనేది అది ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకో జాలదు అనే విషయాన్ని గాని లేదా అది ప్రతి ఒక్క పని ని చేయజాలదు అనే విషయాన్ని గాని అంగీకరించగలిగే అణకువ లో ఇమిడి ఉంటుంది." అని ఆయన స్పష్టంచేశారు. ఈ కారణం గా సంస్కరణ లు ప్రజల కు మరియు ప్రతి ఒక్క రంగం లో వారు చూపే ప్రతిభ కు మరిన్ని అవకాశాల ను అందిస్తున్నాయి అని ఆయన అన్నారు. జాతీయ విద్య విధానం రూపకల్పన ద్వారా యువత కు అందించినటువంటి స్వాతంత్ర్యాన్ని మరియు సరళత్వాన్ని అందించడంతో పాటు గా వ్యాపార నిర్వహణ లో సౌలభ్యం కోసం 25,000 నియమాల ను పాలించడవలసినటువంటి అగత్యం లేకుండా ఆ నియమాల ను రద్దు చేయడం కూడా జరిగిందనే ఉదాహరణల ను గురించి ఆయన ప్రస్తావించారు "ఎంజెల్ టాక్స్ తొలగింపు, వెనుకటి తేదీ నుంచి వర్తించే పన్ను ను ఎత్తివేయడం తో పాటు కార్పొరేట్ పన్ను లో తగ్గింపు వంటి చర్య లు పెట్టుబడుల ను మరియు పరిశ్రమ ను ప్రోత్సహిస్తున్నాయి. డ్రోన్స్ తయారీ, అంతరిక్షం, ఇంకా జియో స్పేశల్ రంగాల లో ప్రవేశపెట్టిన సంస్కరణ లు సరికొత్త బాటల ను పరుస్తున్నాయి", అని ఆయన అన్నారు.

యువత మరియు దేశం ల పురోగతి కి నడుమ న ఒక లంకె ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "మీరు వృద్ధి చెందితే భారతదేశం వృద్ధి చెందినట్లు. మీరు నేర్చుకొనేవి భారతదేశాని కి పాఠాలు. మీ గెలుపు భారతదేశాని కి లభించేటటువంటి విజయం" అని చెబుతూ, ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి 69 మంది స్వర్ణ పతక విజేతల కు బంగారు పతకాల ను మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అన్నా యూనివర్సిటీ ని 1978వ సంవత్సరం లో సెప్టెంబర్ 4వ తేదీ నాడు స్థాపించడం జరిగింది. దీనికి తమిళ నాడు పూర్వ ముఖ్యమంత్రి శ్రీ సి.ఎన్. అన్నా దురై పేరు ను పెట్టారు. విశ్వవిద్యాలయానికి తమిళ నాడు లో 13 కళాశాల లు, 494 అనుబంధ కళాశాల లతో పాటు మూడు ప్రాంతీయ ప్రాంగణాలు ఉన్నాయి. ఆ ప్రాంతీయ ప్రాంగణాలు తిరునెల్ వేలి, మదురై, కోయంబత్తూరు లలో ఉన్నాయి.

**సచివాలయాలలో "స్పందన" రికార్డుల నిర్వహణపై మేయర్ అసహనం**

విధంగా ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో పనులపై మీ వద్దకు వస్తారని వారిని చిరునవ్వుతో స్వాగతించాలని సూచించారు. "డయల్ యువర్ మేయర్", "స్పందన"లలో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వార్డు సచివాలయాల స్థాయిలోని సమస్యలు ప్రధాన కార్యాలయం వరకు రాకూడదని, ప్రధాన సమస్యలైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం మొదలైన మౌలిక వసతులు సచివాలయ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి, వాటిని 24 గంటలలో పరిష్కరించాలని, మీ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు పై అధికారులకు సకాలంలో పంపించి అవి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "స్పందన"లో ఫిర్యాదులు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరించారు. కార్యదర్శులు ఫీల్డ్ విజిట్ చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆదేశించారు.

**పూడిమడక సముద్రంలో డైట్ విద్యార్థుల మునక**

గుడివాడ పవన్ కుమార్ మృతి చెందగా,తేజ అనే విద్యార్థి అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు.

**ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించండి**

కుండీలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వార్డులలో సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని దోమలు ఎలా వృద్ధి చెందుతాయో ప్రజలకు ప్రత్యక్షంగా చూపించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రేయింగ్ 200 మీటర్ల వరకు చేయించాలని, కేసులు వస్తే ఆ వార్డు అధికారులదే బాధ్యత వహించవలసివస్తుందని హెచ్చరించారు.

వార్డులో కాలువలలో పూడికలు తొలగించి మురుగు నీరు సాఫీగా పోయే విధంగా చూడాలని, చెత్త సేకరణలో అలసత్వం ప్రదర్శించ కుండా ప్రజల నుండి తడి-పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. "క్లాప్" వాహనాలు నిర్ణీత సమయానికి వచ్చి చెత్త సేకరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బి. రాము, బయాలజిస్ట్ దొర, ఏసిపి శాస్త్రి సబ్నన్, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మత్స్య రాజు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శి, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇది అన్నివర్గాల సంక్షేమ ప్రభుత్వం.. కాపు నేస్తం అందులో భాగమే!**

ప్రసంగించారు. "మనది అక్కచెల్లెమ్మల ప్రభుత్వం. మనది రైతు ప్రభుత్వం. మనది పేదలకు మంచి చేసే ప్రభుత్వం. మనది.. అన్నివర్గాల ప్రభుత్వం.. మనసున్న ప్రభుత్వం అని సగర్వంగా ప్రకటించుకున్నా" అని సీఎం జగన్ పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ప్రస్తావించకపోయినా వైఎస్సార్ కాపు నేస్తం అందిస్తున్నామని, అన్ని వర్గాల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ ఉద్ఘాటించారు.

వరుసగా మూడో ఏడాది కాపు అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తున్నాం. వరుసగా ఈ ఏడాది కూడా రూ.15వేలు వాళ్ల అకౌంట్లలో నేరుగా జమ చేస్తున్నాం. ఇప్పటివరకు 1,492 కోట్ల రూపాయల సాయం అందించాం. ఈ ఏడాది 3లక్షల 38 వేల 792 మంది కాపు మహిళలకు లబ్ధి చేకూర్చేలా చేశాం. నవరత్నాల ద్వారా మూడేళ్లలోనే కాపు సామాజిక వర్గానికి రూ.16,256 కోట్ల లబ్ధి చేకూరింది. మొత్తంగా కాపు సామాజిక వర్గానికి ఈ మూడేళ్లలో సంక్షేమపథకాల ద్వారా రూ.32,296 కోట్లు లబ్ధి చేకూరిందని సీఎం జగన్ తెలిపారు.

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నామని, క్రమం తప్పకుండా ఈ పథకం అమలు చేస్తున్నామని, ప్రతీ పేదవాడికి అండగా ఉండడమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఉద్దేశం అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 30-7-2022


## దుర్గ పూజ - విశిష్టత

మహిళలు మంగళ, శుక్రవారాల్లో దుర్గాపూజ చేస్తుంటారు.

దుర్గాదేవిని మంగళ, శుక్రవారాల్లో భక్తిశ్రద్ధలతో పూజించి..

కోరిన కోరికలు నెరవేరాలని సంకల్పించుకుంటారు. యువతులైతే వివాహ ప్రాప్తి కోసం వివాహితులైతే దీర్ఘసుమంగళీ ప్రాప్తం కోసం అమ్మవారిని పూజించడం విశ్వాసం.

ముఖ్యంగా వారంలోని ఈ రెండు రోజుల్లో దుర్గాపూజ చేయడం ద్వారా మహిళలు కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

ఇందులో మంగళవారం రాహుకాల పూజకు ప్రత్యేక విశిష్టత ఉంది.

రాహు దోషాలు నివృత్తి కావాలంటే మంగళవారం రోజున రాహు కాలంలో దుర్గాదేవిని స్మరిస్తూ

పూజ చేయాలని పురోహితులు అంటున్నారు.

దుర్గాదేవి శ్రీకృష్ణుడికి సోదరి కావడంతో విష్ణు అవతార తిథులైన అష్టమి, నవమి తిథుల్లోనూ అమ్మవారిని పూజించడం విశేష ఫలితాలను ఇస్తుంది.

ఇంకా అమ్మవారిని.. అమావాస్య, పౌర్ణమి, మంగళ, శుక్ర, ఆదివారాల్లో పూజించడం ద్వారా ఈతిబాధలు తొలగిపోతాయి.

రాహు దోషం తొలగిపోవాలంటే రాహు గ్రహానికి, దుర్గాదేవికి ఓ సంబంధం ఉంది. రాహు గ్రహానికి అధిదేవత దుర్గాదేవి.

అందుచేత రాహు కాలంలోనే దుర్గాపూజ జరుగుతోంది.

ఆదివారం రాహు కాల పూజ విశిష్టమైనది. రాహువుకు శరీరమంతా విషంతో నిండివుంటుంది. కానీ తోకలో మాత్రం అమృతం ఉంటుంది. అందుచేత ఆదివారం సూర్యుడు అస్తమించే సంధ్యాకాలానికి ముందు వచ్చే రాహుకాలంలో ఆయన తోక అమృతంగా మారివుంటుంది.

అంటే ఆదివారం సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటలలోపు దుర్గాదేవిని పూజించినట్లైతే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని విశ్వాసం.

అనారోగ్య సమస్యలు, ఈతిబాధలు, ఋణబాధలు తొలగిపోవాలంటే.. ఆదివారం సాయంత్రం రాహుకాలంలో దుర్గాదేవి కంటూ ప్రత్యేకంగా గల ఆలయంలో ఒక నిమ్మపండును సగంగా కోసి.. నిమ్మరసాన్ని పిండేసి.. నిమ్మపండును ప్రమిదల్లా తిప్పి.. అందులో నెయ్యి పోసి ఐదు వత్తులతో దీపమెలిగించాలి.

ఈ దీపాలు అమ్మవారిని చూసేట్లు వెలిగించాలి. ఈ పూజ చేసేటప్పుడు అమ్మవారికి మల్లెపువ్వులు లేదా పసుపు చామంతులను మాత్రమే సమర్పించాలి.

అర్చన చేయాలనుకుంటే అమ్మవారి పేరు మీదే పూజ చేయాలి.

దీపం వెలిగించాక అమ్మవారిని మూడుసార్లు ప్రదక్షణ చేసుకుని నమస్కరించుకోవాలి.

దుర్గాస్తుతి చేయాలి. దుర్గాపూజ తర్వాత నవగ్రహ ప్రదక్షణలు కూడదు.

ఇంటికొచ్చాక పూజగదిలో నెయ్యిదీపమెలిగించి.. ఐదు అగరవత్తులు, కర్పూరంతో పూజ చేయాలి. ఇలా తొమ్మిది వారాల పాటు దుర్గాదేవిని పూజిస్తే.. కుజదోషాలు పటాపంచలవుతాయని పండితులు చెప్తున్నారు

అందరికి శ్రావణ మాసం మొదటి శుక్రవారం శుభాకాంక్షలు.

## విశాఖ పొలిటికల్ మేకర్ శ్రీ భరత్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యా కుసుమం, పొలిటికల్ కింగ్ మేకర్ గా జిల్లాలో శ్రీ భరత్ ప్రస్థానం ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పారిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, గీతం విద్యా సంస్థల అధినేత మతుకుమిల్లి శ్రీ భరత్ జన్మదినం సందర్భంగా భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంటా నూకరాజు హాజయ్యారు. ఈ సందర్భంగా భీమిలి నేరళ్లవలసలో ఉన్న శ్రీ సద్గురు వృద్ధాశ్రమంలో అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు పాల్గొన్నారు. అనంతరం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నంలో గీతం విద్యా సంస్థను నెలకొల్పి మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత డా. ఎమ్. వి. వి. ఎస్. మూర్తి ఎంతోమందికి విద్యా ప్రధాత అయ్యారని అన్నారు. ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని నేడు శ్రీ భరత్ అటు రాజకీయాలను, ఇటు విద్యా సంస్థల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో విశాఖపట్నంలో శ్రీ భరత్ రాజకీయ ప్రస్థానం అందరికి తలలో నాలుకవలె ఉంటుందని అన్నారు. శ్రీ భరత్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇటువంటి మంచి కార్యక్రమానికి నాంది పలికిన భీమిలి నియోజకవర్గం లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్, నెల్లిమర్ల నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులు రౌతు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్, హరీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, కోరాడ రాంబాబు, అప్పల రెడ్డి, రవి చౌదరిలను గంటా నూకరాజు అభినందించారు.

## చాలని మెస్ చార్జీలతో విద్యార్థుల పాట్లు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చాలీ చాలని సంక్షేమ వసతి గృహల మెస్ చార్జీలతో వార్డున్లు బెంబేలెత్తి పై అధికారులకు విద్యార్థుల భవితవ్యం కోసం ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. నాలుగేళ్ల కిందట తెలుగుదేశం అధికారంలో ఉండగా 2018వ సంవత్సరంలో మెస్ చార్జీలను సవరించారని గుర్తుచేశారు. వైసిపీ అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ రెడ్డి పుణ్యమా అని 40 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఇంత భారీగా ధరలు పెరిగితే హాస్టల్ వార్డెన్లు పాత మెనూ ప్రకారం విద్యార్థులకు ఏ విధంగా భోజనం సౌకర్యం ఏర్పాటు చేయగలరని ప్రభుత్వాన్ని గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం ఒక్క పూట భోజనం పెట్టడమే సాధ్యం కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవితవ్యమే మా ధ్యేయమని గొప్పలు చెప్పే ప్రభుత్వ పెద్దలు ఎందుకు సంక్షేమ వసతుల పిల్లలపై సవతితల్లి ప్రేమను కనబరుస్తున్నారని నిలదీశారు. 2018 మెనూ ప్రకారం 3 - 4 తరగతులు చదివే విద్యార్థులకు నెలకు రూ.1,000, 5 - 10 తరగతులు చదివే విద్యార్థులకు నెలకు రూ. 1250, ఇంటర్ ఆపైన చదివే వారికి నెలకు రూ. 1400 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. అంటే ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ. 35 నుండి రూ. 44 వరకు చెల్లిస్తోందని గంటా నూకరాజు అన్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలకు ఇప్పుడు ఉన్న మెనూకు పొంతన లేకున్నా ప్రభుత్వం మౌనంగా ఉండటం పేదల చదువులకు ఆటంకంగా బావించవలసి వస్తుందని అన్నారు. ఇంత భారీగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిసి కూడా ఎందుకు మెనూలో మార్పులు చేయలేకపోయారని అడిగారు. విద్యాశాఖ మంత్రి తదితర పెద్దలు ఎంతో గొప్పగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారని, పేద విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టని ఇటువంటి ప్రకటనలు ఎందుకని గంటా నూకరాజు ప్రశ్నించారు. దయచేసి విద్యార్థుల తరపున వేడుకుంటున్న పేద కుటుంబాలు చదువుకొనే సంక్షేమ వసతుల చదువులకు రకరకాల ఆటంకాలు సృష్టించి చదువులకు ఆటంకం కల్పించొద్దని గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గరీబ్ కళ్యాణ్ అన్న యోజన బియ్యం సరఫరా

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఆగస్టు 1 వ తేదీ నుండి లబ్ధిదారులకు 5 కేజీల బియ్యం సరఫరా కు ప్రభుత్వం నుండి ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి.

శ్రీరజ్ సూ గనేరే ., ఐఏఎస్, కలెక్టర్ (పౌర సరఫారాలు), అల్లూరి సీతారామరాజు జిల్లా ) కేంద్ర ప్రభుత్వము వారు ఆగష్టు , 2022 నుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం క్రింద కార్డుదారునకు మనిషి ఒక్కంటికి 5 కేజిల నాన్ సార్ట్ క్స్ బియ్యం ఉచితముగా చౌక దుకాణము వద్ద ఈ పాస్ ద్వారా కూపను కలవారికి పంపిణీ చేయబడును . ౧ ప్రధానమంత్రి గరీట్ కళ్యాణ్ అన్న యోజన పథకం క్రింద రెండు కూపన్లు ఆగష్టు , 2022 మరియు సెప్టెంబర్ , 2022 మాసములకు వాలంటీర్ల ద్వారా కూపన్లు 31-07-2022 లోగా లబ్ది దారులకు అందజేసి రసీదు పొందవలెను . ౧ రెగ్యులర్ పిడిఎస్ సరుకులు ఉదయం 7 గం నుండి మద్యాహ్నం 2 గం ల వరకు ఎండియు ఆపరేటర్లు ద్వారా కార్డు దారుల ఇంటివద్ద పంపిణీ చేయవలెను . మద్యాహ్నం 2.30 నిమిషములకు ఈ పాస్ మిషను ను చౌక ధరల దుఖాణము డీలరు / డి . ఆర్ డిపో సేల్స్ మెన్ దారునకి అంద చేయవలెను . ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం క్రింద చౌక ధరల దుఖాణము డీలరు / డీ ఆర్ డిపో సేల్స్ మెన్ ప్రతిరోజు మద్యాహ్నం 3 గం నుండి కూపను ఉన్న వారికి నాన్ పార్ట్ క్స్ బియ్యం ఉచితముగా పంపిణీ చేయవలెను.

తహసిల్దార్ లు మరియు గ్రామా రెవిన్యూ అధికారులు పిఎంజికెఎవై లబ్ది దారుల డేటాను వీఆర్వో లాగిన్ నుండి డౌన్ లోడ్ చేసుకొనవలెను . హెచ్ ప్రతీ చౌక ధరల దుఖాణము డీలరు / డీ . ఆర్ డిపో సేల్స్ మెన్ వారి డిపో వద్ద అందరికీ కనిపించే విధముగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం (పిఎంజికెఎవై) బ్యానరును ప్రదర్శించవలెను . ౧ సూచించిన స్కేల్ మరియు ధర ప్రకారం రెగ్యులర్ పిడిఎస్ సరుకులు మరియు పిఎంజికెఎవై బియ్యం ఉచితముగా కార్డుదారులకు పంపిణీ చేయవలెను . 2 ౧ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ పథకం క్రింద 2,92,145 కార్డుదారునకు మనిషి ఒక్కంటికి 5 కేజిల నాన్ పార్ట్ క్స్ / ఫోర్టిఫైడ్ రైస్ బియ్యం చౌక దుకాణము వద్ద ఈ పాస్ ద్వారా రెగ్యులర్ గాను మరియు పిఎంజికెఎవై బియ్యం ఉచితముగా పంపిణీ చేయబడును . ఆగస్టు , 2022 నెలకు సంభందించిన పంపిణీ తేది 01.08.2022 నుండి 15.08.2022 వరకు జరుగును. వ.నెం.1 అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు డివిజన్ ఏజన్సీ ప్రాంతంలో చౌక దుకాణంలు 486 మరియు రంపచోడవరం డివిజన్ ఏజన్సీ ప్రాంతంలో 185 , మొత్తం 671 చౌక దుకాణముల ద్వారా బియ్యం పైన తెలిపిన ఆ పిఓఎస్ మెషీన్ ద్వారా పంపిణీ జరుప బడును .అని తెలిపారు.

## కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజలకు కంటినిండా కునుకు లేకుండా చేయాలనే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉత్తరాంధ్ర నెత్తిన పెద్ద అణు కుంపటి పెట్టాలని చూస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో 1208 మెగావాట్ల సామర్థ్యంతో 6 రియాక్టర్లతో కూడిన అణు విద్యుత్తు కేంద్రం ఏర్పాటు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదించిందని ప్రధాన మంత్రి కార్యాలయ మంత్రి జితేంద్రసింగ్ రాజ్యసభలో వెల్లడిరచడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తమ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రపంచంలోనే అణు విద్యుత్ పరిశ్రమలు ఎక్కడా పెట్టడంలేదు. అణు విద్యుత్ కేంద్రాల్లో భద్రత లేదని ప్రపంచంలోని అణు నిపుణులు వక్కానిస్తున్నారు. అమెరికాలోని ఐస్లాండ్, రష్యాలోని చెర్నోబిల్, జపాన్ లోని ఫుకుషిమాల ప్రమాదం తరువాత ఏ దేశంలోను అణు విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలేదు. ఇప్పటికే వున్న అణు విద్యుత్ కేంద్రాలను అనేక దేశాలు మూసివేస్తున్నాయి. మనకు రియాక్టర్లను ఎగుమతి చేస్తున్న అమెరికా తమ దేశంలో 4 విద్యుత్ కేంద్రాలు మూసివేసింది. జపాన్ దేశంలో 2 అణు విద్యుత్ కేంద్రాలు తప్ప మిగిలినవన్నీ మూసివేయడం జరిగింది. కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగితే 170 కిలోమీటర్లు విస్తరించి దక్షిణం కాకినాడ, ఉత్తరం ఒడిస్సాలోని చత్రపూర్ వరకు జీవకోటి నశిస్తుంది. ఈ ప్రాంతాన్ని సర్వనాశం చేస్తుంది. అణు రియాక్టర్లు నుండి విడుదల అయ్యే రేడియో ధార్మికత వలన భూమి, నీరు, గాలి, ఆహార పదార్థాలు విషతుల్యం అవుతాయని, ప్రజలు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడతారని పుట్టే పిల్లలు వికత ఆకారాలతో పుడతారు. ఒకేచోట 6 రియాక్టర్లు పెట్టడం అత్యంత ప్రమాదకరమని నిపుణులు తెలియజేస్తున్నారు. వెస్టింగ్ హౌస్ ఉత్పత్తి చేసే ఎపి 1000 అనే రియాక్టర్లు ఇంత వరకు ప్రపంచంలో ఎక్కడా ఉపయోగించబడలేదు.

కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రంలో స్థానికులెవ్వరికీ ఉద్యోగాలు రావు. విద్యుత్ ఉత్పత్తిలో అణు టెక్నాలజీ అత్యంత అధమస్థానంలో వుంది. అణు విద్యుత్ కేంద్రాలకు పెట్టుబడి బాగా అధికం. ఒక మెగావాట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి రూ. 5 కోట్లు ఖర్చు అయితే అణు విద్యుత్ ఉత్పత్తికి రూ.48కోట్లు ఖర్చు అవుతుంది. సోలార్ టెక్నాలజీ నేడు బాగా అభివృద్ధి అవుతున్నది. పర్యావరణం సమస్య వుండదు. గతం కంటే బాగా ఖర్చు తగ్గుతున్నది. విండ్ మరియు సీటైడల్ టెక్నాలజీ కూడా నేడు అభివృద్ధి అవుతున్నది. అణు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అయిన విద్యుత్ ఒక యూనిట్ రూ.12 నుండి 25/-లు పెట్టి ప్రజలు కొనుక్కోవాలి.ఎట్టి పరిస్థితుల్లోను రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీకరించకూడదు. కేంద్రం నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ఒత్తిడి తేవాలని కోరుతున్నాము. రాష్ట్రానికి తీవ్ర ప్రమాదకారి అయిన అణువిద్యుత్ కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ప్రజలు, మేధావులు, పర్యావరణవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజలకు చౌకగా విద్యుత్‌ను అందించగలిగే పర్యావరణహితమైన పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని కోరుతున్నాము.

## ఎస్ ఎస్ ఫార్మా లో ప్రమాదం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ ఎస్ఎస్ ఫార్మాలో ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరిశ్రమలో వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండగా ఈటీపి ట్యాంక్ లో అగ్గి రవ్వలు పడడంతో భారీ ఎత్తున పొగలు మంటలు ఎగిసిపడ్డాయి. ఒకవైపు ఉత్పత్తి చేస్తూ మరోవైపు ట్యాంకు సమీపంలో వెల్డింగ్ పనులు నిర్వహించడం భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేయడమే అని గని శెట్టి మండిపడ్డారు. పరిశ్రమ పై సమగ్రమైన విచారణతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశ్రమపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు.

## అద్భుతంగా జరిగిన యేసుతో ఒక్క రోజు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస జీవీఎంసీ 1 వ వార్డు కొండపెటలో నున్న ప్రేయర్ పవర్ చర్చలో యేసుతో ఒక్క రోజు సమావేశం అద్భుతముగా జరిగింది. ఈ కార్యక్రమములో హైద్రాబాద్ కు చెందిన ప్రేయర్ పవర్ మినిస్ట్రీస్ అధినేత అపో. జి సామ్ అబ్రహం మర్మాలతోకూడిన దేవుని వాక్యాన్ని బోధించారు ప్రవచనాలు చెప్పారు. స్వస్థత ప్రార్థనలు చేశారు. తరువాత భీమిలి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డా.మోహన్ కుమార్ కాటన్ బైబిల్ నుండి కొన్ని వచనాలు వివరించి ప్రార్థించారు. ఆకుల పద్మ బాబులు దేవుడు చేసిన మేల్లు సాక్ష్యం ద్వారా వివరించగా పాస్టర్లు సిహెచ్ జాషువా రమణ జ్యోతి సంపత్ పి జాషువా పీటర్ బంగారయ్య సామ్యూల్ మాస్టర్ తదితరులు పార్థనలు చేసి వాక్యాలు చదివి పాటలు పాడారు. స్థానిక ప్రేయర్ పవర్ చర్చ్ సేవకులు తిమోతి జాయిస్ సంగ విశ్వాసులు ఆరాధన చేసి అపో సామ్ అబ్రహం ను ఘనముగా సన్మానించారు.

## పేదల అభివృద్ధికి చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలు అమలు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు నుండి వై ఎస్ ఆర్ కాపునేస్తం మూడవ విడత రూ .508 కోట్ల కాపునేస్తం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసారు . 3 లక్షల 38 వేల 792 మంది లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి నేరుగా జమ చేసారు. మూడేళ్లలో రూ .1492 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. మ్యానిఫెస్టోలో లేక పోయినా క్రమం తప్పకుండా కాపునేస్తం అమలు చేస్తున్నామన్నారు. కాపుల అభ్యున్నతికి కాపు నేస్తం అమలు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి , సబ్ కలెక్టర్ వి . అభిషేక్ , ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ కార్యాలయం నుండి వీక్షించారు . ఈ సందర్భంగా ఎం . ఎల్.ఎ.కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి కాపు నేస్తం అమలు చేస్తోందన్నారు . అరకు నియోజక వర్గంలో ఒక్కరికి రూ .15 వేలు, పాడేరు నియోజక వర్గంలో 176 మందికి రూ .26.4 లక్షలు, రంపచోడవరం నియోజక వర్గంలో 1276 మందికి రూ. 192.9 లక్షలు విడుదలయ్యిందన్నారు . అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 1463 మంది లబ్దిదారులకు రూ .219.45 లక్షలు ముఖ్యమంత్రి జమ చేసారన్నారు . లబ్దిదారులు వై ఎస్ ఆర్ కాపునేస్తం ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు . అనంతరం లబ్దిదారులకు రూ .219.45 లక్షల చెక్కును ఎం ఎల్ ఏ , సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేసారు . ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిడి ఓ నరసింహరావు , బిసి కార్పొరేషన్ ఎ ఇ ఓ , కె . శంకర రావు, పలువురు కాపు నేస్తం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక కొలెస్ట్రాల్‌తో



మన శరీరానికి కొలెస్ట్రాల్ అత్యవసరం. కొలెస్ట్రాల్ శరీరంలో కణాల తయారీలో సహాయపడుతుంది. కానీ, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువైతేనే.. ముప్పు వాటిల్లుతుంది. జీవనశైలి మార్పులు, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, జన్యుపరమైన సమస్యల కారణంగా.. ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ సమస్య ఎక్కువైంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల రక్తనాళాల్లో బ్లాక్‌లు ఏర్పడుతుంటాయి. అధిక కొలెస్ట్రాల్ కారణంగా హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, థైరాయిడ్, మోకాళ్ల నొప్పులు, కిడ్నీ సమస్యలు, పక్షవాతం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అధిక కొలెస్ట్రాల్‌కు లక్షణాలు కనిపించవు.. కాబట్టి దీనిని సైలెంట్ కిల్లర్ అంటారు. కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా అవసరం. పౌష్టిక ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, రెగ్యులర్ చెకప్స్ ద్వారా అధిక కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

నేషనల్ హార్ట్, లంగ్ అండ్ బ్లడ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం, తొమ్మిది నుంచి పదకొండు సంవత్సరాల మధ్య మొదటి కొలెస్ట్రాల్ స్క్రీనింగ్ చేయించుకోవాలి. ఆ తర్వాత ప్రతి ఐదు సంవత్సరాలుకు ఒకసారి ఈ టెస్ట్ చేయించుకోవడం మంచిది. 45 నుంచి 65 సంవత్సరాల వయసు గల పురుషులు, 55 నుంచి 65 సంవత్సరాల వయసు గల స్త్రీలు ప్రతి రెండు సంవత్సరాలకు కొలెస్ట్రాల్ స్క్రీనింగ్ చేయించుకోవడం మంచిది. 65 ఏళ్లు పైబడిన వ్యక్తులు ప్రతీ సంవత్సరం కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవాలి.

అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వ్యక్తులకు పోషకాహార నిపుణురాలు నికితా తన్వర్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో కొన్ని సూచనలు చేశారు. జీవనశైలిలో కొన్ని మార్పులు చేస్తే, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించవచ్చని అన్నారు.

**ఫ్యాట్స్, కార్బ్స్ తగ్గించండి..** ఆహారంలో కొవ్వు పదార్థాలు తగుపాళ్లలో ఉండేలా చూసుకోవటం తప్పనిసరి. పొద్దు తిరుగుడు, తవుడు, వేరుశనగ, ఆలివ్ నూనెల వంటి అసంతృప్త కొవ్వులు (గది ఉష్ణోగ్రత వద్ద గడ్డ కట్టనివి) మేలు చేస్తాయి. ఇవి చెడ్డ కొలెస్ట్రాల్ తగ్గటానికి, మంచి కొలెస్ట్రాల్ పెరగటానికి తోడ్పడతాయి. అదే మాంసం, వెన్న తీయని పాలు, వెన్న, పామాయిల్ వంటి సంతృప్త కొవ్వులైతే చెడ్డ కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. కుకీలు, క్రాకర్లు, చిప్స్, ప్రాసెస్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి.

**బరువు తగ్గండి..** మీ కుటుంబంలో అధిక కొలెస్ట్రాల్ హిస్టరీ లేకపోతే.. మీరు అధిక కొలెస్ట్రాల్ సమస్యను నివారించడం చాలా సులభం. మీరు బరువు తగ్గి, అదనపు కొవ్వు తగ్గించడం ద్వారా, రక్తంలో ఎల్‌డీఎల్ స్థాయిలు తగ్గే అవకాశం ఉంది. రోజూ ఉదయం అల్పాహారంగా దంపుడు బియ్యం, సజ్జలు, జొన్నలు, ఓట్స్ వంటి పొట్టుతీయని ధాన్యాలతో చేసిన పదార్థాలు తీసుకోవటం అలవాటు చేసుకోవాలి. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. మీరు త్వరగా బరువు తగ్గుతారు.

**ఫైబర్ తీసుకోండి..** మీరు అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతుంటే.. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. ప్రతి రోజూ మీ ఆహారంలో 25-30 గ్రాముల ఫైబర్ తీసుకోవడానికి ప్రయత్నించండి. పీచు పదార్థం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఫైబర్ ఆలస్యంగా జీర్ణం అవుతుంది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండిన భావన ఉంటుంది. దీంతో పదేపదే తినాలని అనిపించదు. అజీర్ణం సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. మీ డైట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండే.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లు, అంజీర్, మిల్లెట్స్, కిడ్నీ బీన్స్, క్యారెట్ వంటి ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది.

**ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్..** ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ మీ శక్తిని పెంచడానికి పని చేస్తుందని పోషకాహార నిపుణురాలు నికితా తన్వర్ అన్నారు. ఇన్సులిన్ నిరోధకతను నయం చేస్తుంది. ఇన్సులిన్ ఉత్పత్తి సవ్యంగా ఉంటుంది. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల శరీరంలో కొవ్వు కరిగిపోయి, ఊబకాయం రాదు. బరువు తగ్గడానికి బెస్ట్ ఆప్షన్. చెడ్ కొలెస్ట్రాల్‌ను, ట్రైగ్లిజరైడ్లను నిర్వహించడానికి ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ సహాయపడుతుంది.

**ఒత్తిడి తగ్గించుకోండి..** బిజీ బిజీ లైఫ్‌స్టైల్ కారణంగా, ఒత్తిడి పెరుగుతుంది. ఒత్తిడి ఎక్కువైతే.. ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా మీ ధమనులలో వాపు వచ్చే అవకాశం ఉంది. అదేపనిగా ఒత్తిడికి గురైతే రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ మోతాదులూ పెరుగుతుంది. నెమ్మదిగా, గాఢంగా శ్వాస తీసుకోవటం.. ధ్యానం, నలుగురితో నవ్వుతూ గడపటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.

**వ్యాయామం చేయండి..** రోజుకు అరగంట వ్యాయామం చేస్తే, కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీర సామర్థ్యాన్ని బట్టి ఇంకాస్త ఎక్కువసేపు చేసినా మేలే.

# సూప్ ఎక్కువగా తాగితే.. కిడ్నీలకు ప్రమాదమా..?



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం కిడ్నీలు. ఇవి శరీరంలో సైనికుడిలా పనిచేస్తాయి. శరీరమంతా ప్రవహించే రక్తాన్ని కిడ్నీలే శుద్ధి చేస్తాయి. ఎప్పటికప్పుడు రక్తంలో చేరే మలినాలను వడపోసి మూత్రం రూపంలో బయటకు పంపుతాయి. ప్రతిరోజూ మూత్రం ద్వారా రక్తం నుంచి 1,500ml వ్యర్థాలు, మురికిని తొలగిస్తాయి. వీటి పనితీరు సక్రమంగా ఉంటేనే ఇతర అవయవాలు బాగా పనిచేస్తాయి. లేకపోతే అవయవాలు పని చేయడం మానేసి ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం ఉంది. శరీరంలో మినరల్స్ సమతుల్యతను నియంత్రించడంలో కిడ్నీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఎర్రరక్త కణాల ఉత్పత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. కిడ్నీలు మనల్ని అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

వృద్ధాప్యం, హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, అల్కహాల్ తాగడం, డయాబెటిస్, హెపటైటిస్ సి వైరస్ కారణంగా కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కిడ్నీ సమస్యలను నాలుగు దశలుగా విభజిస్తారు. కిడ్నీలో రాళ్లు, కిడ్నీ గాయం, దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు, ఆఖరి దశ కిడ్నీ వ్యాధులు. సోడియం, సంతృప్త కొవ్వులు తీసుకోవడం తగ్గించి, డయాబెటిస్, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకుంటే కిడ్నీ సమస్యలకు దూరంగా ఉండొచ్చు. మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాల కారణంగా కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అవేంటో చూసేయండి.

**ప్రాసెస్డ్ చికెన్..** ప్రాసెస్ చేసిన మీట్ తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బ తినే ప్రమాదం ఉంది. బేకన్, సాసేజ్, హాట్ డాగ్‌లు, డెలి మీట్స్, బర్గర్ ప్యాటీస్ వంటి ప్రాసెస్ చేసిన మీట్ తినడం వల్ల కిడ్నీలు దెబ్బతింటాయి. రోజుకు 2,300 mg కంటే ఎక్కువ సోడియం తీసుకోకూడదని నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ సిఫార్సు చేసింది. సోడియం ఎక్కువగా తీసుకుంటే, హైపర్‌టెన్షన్ పెరుగుతుంది, కిడ్నీలపై అదనపు ఒత్తిడి పడుతుంది. జంతువుల మాంసం నుంచి లభించే ప్రొటీన్ల వల్ల కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**ఫ్రోజెన్ పిజ్జా..** వైట్ బ్రెడ్ క్రస్ట్, హై సోడియం టమాటో సాస్, చీజ్, ప్రాసెస్డ్ మీట్ సాసేజ్, పెప్పరోనీతో తయారు చేసిన పిజ్జా ఎక్కువగా తినడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇవి కిడ్నీలకు హాని చేస్తుందని అంటున్నారు. ఈ పిజ్జాలో నాలుగు రెట్లు అధికంగా సోడియం ఉంటుంది. ఇవి దీర్ఘకాలకి కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ప్రమాదం.

**సూప్స్..** జలుబు, ఫ్లూ, గొంతు నొప్పి సమస్యలతో బాధపడుతుంటే.. సూప్ తాగితే రిలీఫ్‌గా ఉంటుంది. కానీ, సూప్ ఎక్కువగా తాగితే కిడ్నీలకు మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. సూప్‌లో ఉండే ఉప్పు, శరీరంలో సోడియం స్థాయిని పెంచతుంది. ముఖ్యంగా, మార్కెట్‌లో లభించే ఒక కప్పు చికెన్ సూప్‌లో 800 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ సోడియం ఉంటుంది. మీరు సూప్ తాగాలనుకుంటే, ఉప్పు స్కిప్ చేసి హెర్బ్స్, మసాలా దినుసులు వేసుకోండి.

**ఫ్రెంచ్ ఫ్రై..** బంగాళదుంపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి, దీన్ని ఉడకబెట్టి తింటే మనకు మేలు జరుగుతుంది. కానీ, ఎక్కువ సేపు నూనెలో వేయించిన బంగాళదుంపలు మన కిడ్నీలకు హాని చేస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్, హాష్ బ్రౌన్స్, బంగాళాదుంప చిప్స్, పొటాటో పాన్‌కేక్‌లు ఎక్కువగా తింటే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంది. నిజానికి, బంగాళదుంపలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది కిడ్నీల సమస్యకు దారి తీస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్ అండ్ డైజెస్టివ్ అండ్ కిడ్నీ డిసీజెస్ నివేదిక ప్రకారం, వేయించిన ఆహారం ఎక్కువగా తింటే కిడ్నీ, గుండె ఆరోగ్యానికి హాని జరుగుతుంది.

**సోయా సాస్..** సూపర్ మార్కెట్‌లో లభించే సోయా సాస్‌లో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఒక టేబుల్‌స్పూన్ సోయాసాస్‌లో 950 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది. మీ ఆహారంలో సోయా సాస్ బదులు, పుట్టగొడుగులు, టమాటో పేస్ట్, వెనిగర్ వేసుకుంటే మంచిది.

# ఈ జాగ్రత్తలు తీసుకుంటే.. మంకీపాక్స్ సోకదు..!



మంకీపాక్స్ భయానికి గురి చేస్తోంది. ప్రపంచ దేశాలను వణికిస్తోన్న మంకీపాక్స్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా కేసులు అధికమవుతుంటడంతో ఈ నిర్ణయం తీసుకుంది. మంకీపాక్స్‌ను 68 దేశాలలో గుర్తించారు. 68 దేశాలలో 16,593 కేసులు నమోదయినట్టు నివేదికలు చెబుతున్నాయి. మన దేశంలో ఇప్పటి వరకు నాలుగు మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. కేరళలో మూడు కేసులు, ఢిల్లీలో ఒక మంకీపాక్స్ కేసును గుర్తించారు. ఈ నేపథ్యంలో మంకీ పాక్స్ ఎలా వ్యాపిస్తుంది, దాని లక్షణాలు, చికిత్స, తీసుకోవలసి జాగ్రత్తల గురించి తెలుసుకోవడం చాలా అవసరం.

**మంకీపాక్స్ అంటే..** సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, మంకీపాక్స్ 'మంకీపాక్స్ వైరస్' వల్ల వస్తుంది. మంకీపాక్స్ స్మాల్‌పాక్స్ కుటుంబానికి చెందినదే. ఇది జూనోటిక్ వ్యాధి. జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. మనుషుల నుంచి మనుషులకు సంక్రమించే అవకాశం కూడా ఉంది. మంకీపాక్స్ లక్షణాలు చికెన్‌పాక్స్‌తో పోలిస్తే తక్కువగానే ఉంటాయి. కానీ, చికెన్‌పాక్స్‌కు, మంకీపాక్స్‌కు మధ్య సంబంధం లేదు.

ఢిల్లీలోని షాలిమార్ బాగ్‌లోని ఫోర్టిస్ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్స్ డైరెక్టర్ డాక్టర్ అరవింద్ కుమార్, మంకీ పాక్స్ ఎలా వ్యాపిస్తుంది, దీని లక్షణాలు, ఎలా నివారించాలో వివరించారు.

మంకీపాక్స్ సోకిన వ్యక్తి దద్దుర్లు, స్కాబ్స్, శరీర ద్రవాలు, దుస్తులు, పరుపులను తాకడం ద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని డా. అరవింద్ కుమార్ అన్నారు. మనిషిని మనిషి తాకినపుడు మాత్రమే విస్తరించే అవకాశం ఉంటుంది. దూరంగా ఉన్నపుడు ఈ వైరస్ సోకడం చాలా కష్టం. చర్మం పగుళ్లు, కళ్లు, శ్వాసకోశ వ్యవస్థ ద్వారా సంక్రమిస్తుంది. వ్యాధి సోకిన వ్యక్తిని కౌగిలించుకున్నా, ముద్దు పెట్టుకున్నా వైరస్ సోకే అవకాశం ఉంది. గర్భిణీ స్త్రీలకు ఇన్ఫెక్షన్ ఉంటే, గర్భాశయంలోని శిశువుకు సోకే అవకాశం ఉంది.


**లక్షణాలు..** మంకీపాక్స్ సోకిన తర్వాత జ్వరం, తలనొప్పి, వాపు, నడుంనొప్పి, కండరాల నొప్పి ఉంటుంది. తర్వాత దురద, నొప్పితో కూడిన దద్దుర్లు, మశూచిలాంటి బొబ్బలు వస్తాయి. ముందుగా చర్మం కందినట్లు అవుతుంది. తర్వాత పొక్కులు వస్తాయి. అవి బొబ్బలై ఎండిపోయి ఊడిపోతాయి. ఎక్కువగా మొహం, అరచేతులు, కాళ్లలో బొబ్బలు వస్తాయి. అందులో నుంచి నీరు కారుతుంది. జ్వరం సాధారణంగా ఒకటి నుంచి మూడు వారాలు ఉంటుంది. బొబ్బలు కూడా రెండు నుంచి నాలుగు వారాల వరకు ఉంటాయి.

**చికిత్స..** ఇన్ఫెక్షన్ సోకిన వ్యక్తి సెల్ఫ్ఐసోలేషన్‌లో ఉండాలని గురుగ్రామ్‌లోని పరాస్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్-ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్ సంజయ్ గుప్తా అన్నారు. వీరిని ఇంట్లో ఉంచే చికిత్స అందిచవచ్చని స్పష్టం చేశారు. జ్వరం, ఒంటి నొప్పుల కోసం పారాసెటమాల్, బొబ్బలపై క్రీమ్ రాయవచ్చు. మంకీపాక్స్ కారణంగా కళు ప్రభావితమైతే.. కంటి వైద్యుని పర్యవేక్షణలో ఉండాలి.

**జాగ్రత్తలు..** సోకిన వ్యక్తితో చర్మాన్ని తాకవద్దు. మంకీపాక్స్ సోకిన వ్యక్తి దద్దుర్లు తాకకూడదు పేషెంట్ దగ్గరకు వెళ్లేప్పుడు, గ్లౌజ్, మాస్క్ ధరించి వెళ్లడం మంచిది వారు తాకిన పాత్రలు, బట్టలు, పరుపులను ముట్టుకోవద్దు. మీ చేతులను శానిటైజ్ చేసుకోండి రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లడం సురక్షితం కాదు. ఒకవేళ వెళితే మాస్క్ ధరించి.. ఇంటికి రాగానే స్నానం చేయాలి.

**వ్యాక్సిన్..** స్మాల్‌పాక్స్ వ్యాక్సిన్ మంకీపాక్స్ చికిత్సలో 85% పని చేస్తుందని డాక్టర్స్ అంటున్నారు. స్మాల్‌పాక్స్ వ్యాక్సిన్ మంకీపాక్స్ చికిత్సకు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఆలివ్ నూనె.. గుండెకి మంచిది



అందుకే ఒకసారి ఉపయోగించిన నూనెను తిరిగి ఉపయోగించకూడదు అని అందరూ హెచ్చరిస్తారు. కానీ డబ్బును ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తుందని బయట హోటల్స్‌లో, ఇతర ప్రదేశాలలో ఒకసారి ఉపయోగించిన నూనెను తిరిగి చాలా సార్లు ఉపయోగిస్తారు. దాంతో ఎన్నో రకాల జబ్బులు తలెత్తుతాయి. కాకపోతే రిఫైన్డ్ ఆయిల్స్‌కు బదులుగా ఇతర నూనెలను వాడటం మంచిది. ఎందుకంటే రిఫైన్డ్ ఆయిల్స్ అనేవి రిఫైన్డ్ చేయబడతాయి దాంతో అందులో ఉండేటు వంటి ఫ్లేవర్ మరియు పోషకాలు శాతం తగ్గిపోతాయి. కాబట్టి సరైన ఎంపిక చేసుకోండి.

**గుండె ఆరోగ్యానికి ఫుడ్..** గుండెకు సంబంధించిన సమస్యలతో బాధపడుతుంటే ఆహారం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేటువంటి ఆహారాన్ని తప్పకుండా తీసుకోండి. చాలా మంది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి రోజూ బాదం పప్పు, పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు మరియు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండేటువంటి ఆహార పదార్థాలను తీసుకుంటారు. అయితే మీరు నూనెకు సంబంధించి కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే కొన్ని రకాల నూనెలు మరియు వాటిలో ఉండేటు వంటి కాంపోనెంట్స్ గురించి మీరు తెలుసుకోవడం ఎంతో అవసరం అని గుర్తుంచుకోండి.

గుండెకు సంబంధించిన జబ్బులు మరియు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ఎక్కువ అవుతూ ఉండడంతో కొన్ని రకాల పరిశోధనలు కూడా నిర్వహించారు. అమెరికన్ హెల్త్ అసోసియేషన్ ప్రకారం ఎప్పుడైతే తక్కువ శాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉండే నూనెలను మరియు మోనో, పోలి అన్ సాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉండేటువంటి నూనెలను ఎప్పుడైతే తీసుకుంటామో అప్పుడే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు మన శరీరానికి అందుతాయి అని చెబుతోంది.

**ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలతో ప్రయోజనాలు :** అమెరికన్ హెల్త్ అసోసియేషన్ ప్రకారం కొవ్వు పదార్థాల లో నాలుగు రకాల ముఖ్యమైన పదార్థాలు ఉంటాయి. అయితే అనారోగ్యకరమైన కొవ్వు పదార్థాలు వల్ల ఆరోగ్యం పై చాలా ప్రమాదం ఉంటుంది. సాచురేటెడ్ మరియు ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి చాలా ప్రమాదం. ఈ కొవ్వు పదార్థాలు అనేవి రూమ్ టెంపరేచర్‌లో ఉంటాయి. మోనో అన్ శాచురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ అనేవి లిక్విడ్ రూపంలో ఉంటాయి.

అనారోగ్యకరమైన కొవ్వు పదార్థాల వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు. అయితే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలను తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెజర్ కంట్రోల్లో ఉంటుంది మరియు కొలెస్ట్రాల్ శాతం సక్రమంగా ఉంటుంది. ఈ విధంగా గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంటాయి. పైగా స్ట్రోక్స్ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అంతేకాకుండా ట్రైగ్లిజరైడ్స్ వంటివి ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు తగ్గుతాయి. ఈ విధంగా గుండెకు సంబంధించిన జబ్బులు మరియు ఇన్ఫ్లమేషన్ వంటివి రాకుండా ఉంటాయి. మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ అనగా ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు ఉండేటువంటి నూనెలలో ఆలివ్ ఆయిల్, కెనోలా ఆయిల్, పల్లీ నూనె మరియు నువ్వుల నూనెలో ఉంటాయి. కాబట్టి ఇటువంటి నూనెలను ఉపయోగించండి.

**కొబ్బరి నూనెతో లాభాలు..** ఏ విధంగా అయితే ఆలివ్స్ నుండి ఆలివ్ ఆయిల్‌ను సేకరిస్తారో అదే విధంగా కొబ్బరి నూనెను కొబ్బరి కాయల నుండి సేకరిస్తారు. ఇది ఒక ట్రాఫికల్ ఆయిల్. దీని వల్ల చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరి కాయలు మరియు కొబ్బరి నీళ్ళు మాత్రమే రుచికరంగా ఉండవు. కొబ్బరి కాయలతో తయారు చేసిన నూనెను కూడా ఇష్టపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ మధ్య కాలంలో వంట వండడానికి కొబ్బరి నూనెను చాలా మంది ఎంపిక చేసుకుంటున్నారు.

కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మ సౌందర్యానికి మరియు జుట్టు ఆరోగ్యానికి కూడా సహాయం చేస్తుంది. కొబ్బరి నూనె ను తీసుకోవడం వల్ల అల్జీమర్స్ వంటి వ్యాధులు కూడా నయమవుతాయి. ఈ కొబ్బరి నూనెలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మరియు యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉండడం వల్ల శరీరంలో ఉండే కొవ్వు కరగడానికి చాలా సహాయ పడుతుంది. కొవ్వు కరిగే పద్ధతి చాలా త్వరగా జరుగుతుంది మరియు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**ఆలివ్ ఆయిల్‌తో ఉపయోగాలు..** ఆలివ్ ఆయిల్ ను ఉపయోగించి వంట చేయడం వల్ల చాలా ఉపయోగాలను పొందవచ్చు. ఆలివ్ ఆయిల్ ను ఆలివ్స్ నుంచి సేకరిస్తారు. సాచురేటెడ్ ఫ్యాట్ చాలా తక్కువగా ఉంటుంది మరియు మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి అవసరం అయ్యే పోషకాలను ఈ నూనె ద్వారా పొందవచ్చు. ఆలివ్ ఆయిల్ లో 14 శాతం శాచురేటెడ్ ఆయిల్ ఉంటుంది మరియు 11 శాతం పాలీ అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి.

ఒమేగా సిక్స్ మరియు ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఆలివ్ ఆయిల్ లో ఉంటాయి. పైగా 73% మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా ఉంటాయి మరియు ఈ ఆలివ్ ఆయిల్ లో ఉండేటువంటి కొవ్వు పదార్థాలను ఓలిక్ యాసిడ్ అని అంటారు దానివల్ల ఇన్ఫ్లమేషన్ కూడా తగ్గుతుంది. ఇటువంటి ఉపయోగాలు అన్నిటినీ పొందడంతో పాటు ఆలివ్ ఆయిల్ లో ఉండేటు వంటి అధిక శాతం యాంటీ ఆక్సిడెంట్లు దీర్ఘకాలికంగా వచ్చే వ్యాధుల నుండి ముప్పు తగ్గిస్తాయి. చాలా మంది నూనె ను తీసుకోవడం వల్ల బరువు పెరిగిపోతారు అని బాధ పడతారు కానీ ఆలివ్ ఆయిల్‌ను తీసుకోవడం వల్ల బరువు పెరగరు మరియు ఊబకాయం వంటి వాటికి కూడా ఎలాంటి ప్రమాదం ఉండదు.

ముఖ్యంగా ఆరోగ్యం పై ఎక్కువ శ్రద్ధ ఉండే వారు వారి గుండె ఆరోగ్యాన్ని మరియు బ్రెయిన్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, క్యాన్సర్ వంటి ఇతర ప్రమాదకరమైన వ్యాధుల నుండి దూరంగా ఉండడానికి ముందు జాగ్రత్తగా ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగిస్తారు. ఈ ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉంటాయి కాబట్టి రోజు వారి ఆహారాన్ని తయారు చేసుకోవడానికి ఆలివ్ ఆయిల్ ను ఎంపిక చేసుకోండి.

**ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె..?** ఆరోగ్యం మరియు పోషకాల విషయానికి వస్తే కొబ్బరి నూనె అంత మేలు చేయదు అని నిపుణులు చెబుతున్నారు. పైగా కొబ్బరి నూనెలో సాచురేటెడ్ ఫ్యాట్ 80 నుండి 90 శాతం వరకు ఉంటుంది. కాబట్టి కొబ్బరి నూనె కొంత వరకు అనారోగ్యకరమైన కొవ్వును అందిస్తుంది. కాబట్టి గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంటే ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెను తీసుకోవడం వల్ల ఆలివ్ ఆయిల్‌లో ఉండేటు వంటి శాచ్యురేటెడ్ ఫ్యాట్ కంటే ఆరు రెట్లు కొబ్బరి నూనె ద్వారా పొందుతారు. కాబట్టి కొబ్బరి నూనెను తక్కువగా ఉపయోగించండి అని నిపుణులు సూచిస్తున్నారు.

**గుండెకి ఏది మంచిది..** గుండె ఆరోగ్యానికి సంబంధించిన విషయానికి వస్తే వంట చేయడానికి ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం మేలు. అంతే కాక కోకోనట్ ఆయిల్‌తో ఇతర ఆయిల్స్‌ను ఉపయోగించకూడదు. ఎందుకంటే ఆలివ్ ఆయిల్‌ను తీసుకున్నప్పుడు శరీరంలో ఉండేటు వంటి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది.

దాంతో గుండెకు సంబంధించిన వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. కానీ కొబ్బరి నూనె ను తీసుకోవడం వల్ల సాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా లభిస్తుంది. దాంతో గుండె ఆరోగ్యం దెబ్బ తింటుంది, అందుకే ఆలివ్ ఆయిల్‌ను కొన్ని రకాల డైట్ ప్లాన్స్‌లో ఉపయోగిస్తారు అంటే మెడిటేరియన్ డైట్ వంటి వాటిలో ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా ఉపయోగిస్తారు. సలాడ్స్ వంటి ఆహార పదార్థాలను తయారు చేసుకునే వారు కూడా ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించవచ్చు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది మరియు టైప్ 2 డయాబెటిస్ క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి.

## సీతానగరం ఆనకట్ట కాలువల ద్వారా ఖరీఫ్ సీజన్ పంటలకు సాగు నీరు విడుదల



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సీతానగరం మండలం పరిధిలో గల సుమారు 10 గ్రామాలకు సాగు నీరు అందించే కొత్తవలస ఆనకట్ట కాలువలు ద్వారా సాగు నీరు నేడు విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు కలిసి ఆనకట్ట వద్ద పూజలు చేసి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయడం జరిగింది. ఈ ఆనకట్ట రెండు కాలువల ఆయుకట్టు పరిధిలో గల సుమారు 3 వేళ ఏకరాల పంట పొలాలలో ఈ ఖరీఫ్ సీజన్లో వరినాట్లు వేసుకునేందుకు ఈ సాగు నీరు ఎంతగానో రైతన్నలకు దోహద పడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వి నాగేశ్వరరావు, మండల ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, మండల పార్టీ సీనియర్ నాయకులు బొంగు చిట్టి రాజు, తెంటు వెంకట అప్పల నాయుడు, ఎన్ రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పి ఎ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి పూజలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** శ్రావణమాసం మొదటి శుక్రవారం లక్ష్మీదేవి పూజలు మండలంలో, పట్టణంలో తోలు అమ్మవారి దేవాలయాల్లో వరలక్ష్మి వ్రతం పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని పెదబొండపల్లి గ్రామ శివారున తామర చెరువు నడిబొడ్డున వేంచేసి ఉన్న వరలక్ష్మి దుర్గ అమ్మవారికి మహిళలు వేకువజాము నుంచే స్నానాలు ఆచరించి ఉపవాసాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ సేవకులు మడక వరలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో రాజ్య లక్ష్యం పురం పురోహితులు కర్రీ సూర్య ప్రకాష్ పంతులుగారి వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు కుంకుమ, గాజులు, కలస కొబ్బరి కాయలతో అభిషేకాలు, అభిషేకాలు చేశారు. అనంతరం మహిళలు తీర్థప్రసాదాలు తీసుకొని భక్తులకు పంచిపెట్టారు. దేవి ఆలయం వద్ద శ్రావణ శుక్రవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి పూజలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్టియుకె ప్రాంగణంలో యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ (ఐజిఎస్) కాకినాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ సెమినార్ హాలు నందు "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫౌండేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ప్రాబ్లమెటిక్ సాయిల్స్" అను అంశంపై సెమినార్ నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా కెల్లార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వై.హరికృష్ణ, బిక్స్ డైరెక్టర్ & ఐజిఎస్ కాకినాడ ఛాప్టర్ సెక్రటరీ ప్రొ.కె. రాము, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి. రత్నకుమారి, ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డా.బి.ఆర్. ఫణికుమార్లు అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.బి.కృష్ణారావు అధ్యక్షత వహించగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు జి.సూర్యరమ, శ్రీమతి ఎస్.షమీం భాను, డా.పి.మైనర్బాబు కో-ఆర్డినేటర్స్గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో మనకి చాలా నేలలు మౌలిక వసతుల కల్పనకు, నిర్మాణాలకు చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. సమస్యాత్మక నేలల స్వభావాన్ని పరిశీలించి ఆధునిక సాంకేతికతతో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సివిల్ ఇంజనీర్లు పర్యావరణ సవాళ్లను అధిగమించడం ద్వారా నేలల వినియోగానికి కావాల్సిన సాంకేతికతను కనుగొనాలన్నారు. ఇబ్బందికరమైన సాయిల్స్ ఫౌండేషన్కు సంబంధించి నిష్ణాతులైన నిపుణుల ద్వారా సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

వై.హరికృష్ణ, డా.బి.ఆర్.ఫణికుమార్లు రీసోర్స్పర్సన్లుగా పాల్గొని మాట్లాడుతూ నల్ల రేగడి నేలల స్వభావాన్ని, అక్కడి మౌలిక వసతుల కల్పనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అనంతరం ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజుని వై.హరికృష్ణ, డా.బి.ఆర్.ఫణికుమార్లను సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకం రెపెపలాడాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకం రెపరెలాడాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. హర్ ఘర్ తిరంగా (ఇంటిపై త్రివర్ణ పతాకం) కార్యక్రమం పై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత మండల నోడల్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో సమావేశం మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని అందుకు జిల్లాలో ఆగస్టు ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయ సంఘాలు, విద్యార్థులు, ఉపాధి వేతన దారులు, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో చేపట్టిన ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం కార్యక్రమం ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొంటూ అధికారులందరూ చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమం (75 ఏళ్ళ స్వాతంత్ర మహోత్సవం)లో భాగంగా త్రివర్ణ పతాక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆగస్టు ఒకటో తేదీన గ్రామ



వార్డు స్థాయిలో త్రివర్ణ పతాకం ఎగరవేతపై ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆగస్టు 2వ తేదీన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మరియు బళ్లారి రాఘవ జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని, మూడో తేదీన కాకాని వెంకటరత్నం జయంతి నిర్వహిస్తూ స్వాతంత్రోద్యమంలో విశేష సేవలందించి ప్రాచుర్యం పొందని స్వాతంత్ర ఉద్యమకారుల పై సదస్సును నిర్వహించాలని పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీన విద్యాసంస్థల్లో స్వాతంత్ర, దేశ భక్తి గీతాలపై పోటీలను నిర్వహించాలని, ఆగస్టు 5వ తేదీన దేశ భక్తికి సంబంధించిన అంశాలపై నాటకం, ఏకపాత్రాభినయం తదితర అంశాలను నిర్వహించాలని, ఆరవ తేదీన స్వాతంత్ర సమరంపై ఛాయా చిత్ర ప్రదర్శనలను నిర్వహించాలని, ఏడో తేదీన ర్యాలీలు నిర్వహించాలని, 8వ తేదీన స్వాతంత్ర చరిత్ర తెలిపే విధంగా చిత్రలేఖన పోటీలు, పెయింటింగ్, వ్యాసరచన, వక్తృత్వం, డిబేట్, పోస్టర్లు, జింగిల్స్ తయారు చేయడం పోటీలు నిర్వహించాలని సూచించారు.

ఆగస్టు 9వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. పదవ తేదీన మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి జయంతి వేడుకలను నిర్వహిస్తూ, స్వాతంత్ర్య స్ఫూర్తి కనబడే విధంగా సామూహిక కార్యక్రమాలు చేపట్టాలని, ఆగస్టు 11వ తేదీన వారసత్వ సంపద లకు (హెరిటేజ్ వాక్) సంబంధించిన వాటిపై నడక పోటీలు నిర్వహించాలని, 12వ తేదీన క్రీడల పోటీలు, 13వ తేదీన జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ సెల్ఫీలను తీసుకునే కార్యక్రమాన్ని చేపట్టాలని, 14వ తేదీన స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు వెళ్లి కుటుంబ పెద్దలను గౌరవించడం, ఆగస్టు 15వ తేదీన పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టి, జాతీయ జెండాలను చేతపట్టుకుని ఊరేగింపు కార్యక్రమం చేయాలని ఆయన సూచించారు. వివిధ పోటీలకు బహుమతులు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మండల నోడల్ అధికారులు తక్షణం మండల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆయన ఆదేశించారు. మండల అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యా శాఖ అధికారులు కార్యక్రమం దిగ్విజయం చేయుటకు శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట్రావు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ డా.ఓ.దిలీప్ కిరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్. కాపు నేస్తం పంపిణీ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకొని మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐ.టి.డి.ఎ. గిరిమిత్ర భవనం లో నిర్వహించిన వై.యస్.ఆర్ కాపు నేస్తం మూడవ విడత జిల్లా స్థాయి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో వై.యస్.ఆర్. కాపు నేస్తం మూడవ విడతగా 1,429 మందికి రూ.2.145 కోట్లు పంపిణీ జరిగినట్లు తెలిపారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళల జీవనోపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలను పెంచడం ద్వారా ఆర్థికంగా సాధికారత సాధించడం కోసం సంవత్సరానికి రూ.15,000/-ల చొప్పున ఐదు సంవత్సరాలకి రూ.75,000/-లు ఆర్థిక సహాయం చేయుటకు ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. సమాజ ఆర్థిక పురోభివృద్ధిలో మహిళల పాత్ర చాలా కీలకమని, వారికి ఆర్థికంగా తోడ్పాటు నందిస్తే ఆర్థికంగా పురోగతి సాధిస్తారని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించిన డబ్బులను ఉపయోగించుకొని మహిళలు వ్యాపారం, చేతివృత్తులు, పెరటితోటలు, గేదెల పెంపకం, మొదలైన వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టి కుటుంబానికి ఆర్థికంగా నిలవాలని తెలిపారు. ఈ రోజు ఈ పథకం ద్వారా కురుపాం నియోజక వర్గంలో 165 మంది లబ్ధిదారులకు రూ.24.80 లక్షలు, పాలకొండ నియోజక వర్గంలో 295 మంది లబ్ధిదారులకు రూ.44.30 లక్షలు, పార్వతీపురం నియోజక వర్గంలో 463 మంది లబ్ధిదారులకు రూ.69.50 లక్షలు, సాలూరు నియోజక వర్గంలో 506 మంది లబ్ధిదారులకు రూ.75.90 లక్షలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. జిల్లాలో 2020-21 సంవత్సరంలో 1,398 మంది లబ్ధిదారులకు రూ.2.097 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరాలలో 1,384 మందికి రూ.2.076 కోట్లు కాపు నేస్తం క్రింద అందించటం జరిగిందని ఆయన తెలిపారు.

లబ్ధిదారులు సుంకరరాణి మాట్లాడుతూ మొదటిసారి కాపునేస్తం అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందని, ఈ డబ్బులను వ్యాపారానికి పెట్టుబడిగా ఉపయోగిస్తానని, మహిళలను ఆర్థికంగా ఆదుకొంటున్న ముఖ్యమంత్రిగారికి ధన్యవాదములు తెలిపారు. లబ్దిదారులు పార్వతి మూడు విడతలుగా డబ్బులు అందాయని, గతంలో అందిన డబ్బులతో ఆవును కొనుక్కొన్నానని, పాలద్వారా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఎం.కృష్ణవేణి మూడు విడతలు డబ్బులు అందాయని వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టి కుటుంబానికి ఆసరాగా ఉంటున్నట్లు ఆనందం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను రాజేశ్వరి, బి.సి. సంక్షేమ అధికారి ఎస్. లక్ష్మణ్, బి.సి.కార్పొరేషన్ ఎ.ఇ.ఓ. జి.గోపి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మీ రాక ఎవరికి ఉపయోగకరం సియం సార్...మాకీనీడి శేషకుమారి

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఆదరణ లేని ఆంధ్రా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాపు నేస్తం గొల్లప్రోలులో నుండి వేయడానికి గల కారణం ఏంటని భయం భయం గాల్లో వచ్చి న సియం గాలిలోనే వెళ్ళాలి తప్పా ప్రజలు ఏమాత్రం పట్టించుకోరని .పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు నగర పంచాయితీకి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను ఉద్దేశించి పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ మాకీనీడి శేషకుమారి స్థానిక జనసేన పార్టీ కార్యాలంలో మీడియా సమావేశంలో మాట్లాడారు ముందుస్తుగా గృహ అరెస్టు లో



ఉన్న ఆమె నిప్పులు చెలరేగేలా వ్యాఖ్యనించారు స్థానిక ఏలేరు అధునికరణ పనులు పూర్తి చేస్తానని 2019 ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది ఇంతవరకు సుద్ధ కాలు పనులు ఎంత వరకు పూర్తి చేసారో చెప్పాలి వర్షాలు వరదలు వస్తునే ఉన్నాయి రెండు వేల ఎకరాల పంటనష్టం 600 వందల రైతులు నష్టం జరుగుతూనే ఉంది గ్రామం వరద ముప్పుకి గురవుతూనే ఉంది కాని సుద్ధకాలువ అధునికరణ చేయలేదన్నారు ఇదేనారైతుపక్ష పార్టీ అని ఎద్దవేసారు ఆంధ్రా రాష్ట్ర ప్రజలు ఈ నేస్తాలు సంక్షేమ పథకాల గురించి ఎదురు చూసే రోజులు పోయాయి మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు చెప్పినవిధంగా పాతికేజీల బియం కాదు పాతిక సంవత్సరాల భవిష్యత్ ప్రజలకు కావాలని కోరుకుంటున్నారు అది రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించిన రోజనే నెరవేరుతుందన్నారు స్థానిక ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఎం.పి వంగా గీతా విశ్వనాథ్ గెలిచిన తరువాత నియోజవర్గ అభివృద్ధి ఎంతవరకు చేసారో చెప్పాలన్నారు పట్టణంలో ఎక్కడ చెత్తా అక్కడే ఉన్నా సిబ్బంది పెంచి పారిశుధ్య చేయించడంలేదన్నారు పరిశ్రాలు శుభ్రపరిచే ఒక్క వర్క్స్ ఆరుగురు అధికారులు ఉండి పని చేయిస్తుంటే చెత్త నిర్మూలన ఎలా అవుతుదని సిబ్బంది ని పెంచినప్పుడే చెత్త నిర్మూలన అవుతుందన్నారు.

మా నియోజవర్గంలో వీరువురు ఎంత వరకు అభివృద్ధి చేసారో సియం ఆరాతియ్యాలన్నారు రోడ్లు బాగోపోవడంతో ఇటీవల గుడ్ మార్నిం సియం కార్యక్రమం ద్వారా మేలు కొల్పడం జరిగిందని ఇలాంటి విషయాలు అడుగుతామని ముందస్తు గృహ అరెస్టు చేయడం చూస్తుంటే జనసేన అంటే ఎంత భయం ఉందో అర్ధమైవుతుంని ఎన్నికలు ఎప్పుడు పెట్టిన వైసీపీ కి నియోజవర్గంలో డిపాజిట్లు రావని ప్రజలంతా పవన్ కళ్యాణ్ నాయకత్వం కోరుకుంటున్నారని గుడ్ మార్నింగ్ సియం అని నిద్ర లేపిన పవన్ కళ్యాణ్ గారు రాబోయే కాలంలో కాబోయే సియం మా అధినేనని రోజులు లెక్కపెట్టుకోవడం తప్పా మీరు చేసేది ఏమిలేదన్నారు.

# వైభవంగా శ్రావణమాస సామూహిక వరలక్ష్మి వ్రతం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం నందు శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని అలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో ఆలయం వద్ద పెద్ద ఎత్తున శ్రావణ మాస సామూహిక వరలక్ష్మి వ్రతములు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అప్పరి మనోహర్. నండూరి అప్పాజీ. కిరణ్ కుమార్ రవిశంకర్ యూకే హరిణి మహేష్ విశాఖపట్నం వాస్తవ్యులు రాజ్యలక్ష్మి మరియు స్థానిక భక్తుల సహకారంతో సుమారు 300 మంది మహిళలచే ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు భక్తుల సహకారంతో అమ్మవారి ఫోటో రూపు వస్త్రం ప్రసాదం ఉచితంగా అందించారు అమ్మవారి ఫోటోని ముందు పెట్టుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహం అందించిన స్థానిక భక్తులు పైండా రమాభాస్కరరావు దంపతులకు. ఆలయ అర్చకులు ప్రత్యేక అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ వి రమణమూర్తి స్థానిక విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ భక్త బృందం సభ్యులు చెరుకుపల్లి శ్రీరామ్మోహన్ సందీప్. కిరణ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా పాడెరు లో గిరిజనుల భారీ ర్యాలీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా గర్జించిన గిరిజనులు ,(యూ ఎఫ్ ఐ ఎల్) హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఐటిడిఏ వద్ద శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీలు గర్జించారు. భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తే 72 గిరిజన గ్రామాల ముంపుకు గురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . అంతేకాకుండా గిరిజనుల మనుగడ దెబ్బతింటున్నారు . ఈ ప్రతిపాదనను తక్షణం ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# స్పందనకు 78 ఫిర్యాదులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందన ఫిర్యాదులు వచ్చాయి . సబ్ కలెక్టర్ వి . అభిషేక్ , ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి ఎస్ ప్రభాకర్ , ఎం . వేంకటేశ్వరరావులతో కలిసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు . హుకుంపేట మండలం ములియాపుట్టు పంచాయతీ బీరం గ్రామానికి చెందిన కట్టేడ దేముడమ్మ ఎంపిటిసి బేరా రైస్ కార్డును మార్చాలని వినతి పత్రం సమర్పించారు . మాజీ సత్యనారాయణ పడాల్ యర్ర బొమ్మలు గ్రామానికి సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు . జి.కె. వీధి మండలం చిన్న అగ్రహారం గ్రామస్థులు ఎం . వేణుగోపాల రావు , వి.సుబ్బారావు తదితరులు చిన్న అగ్రహారం , పెద్ద అగ్రహారం గ్రామాలకు వార్డు వాలంటీర్లను నియమించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు . జి.కె. వీధి ఎంపిపి బోయిన కుమారి పెదవలస గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకును కెడిపేటకు తరలించారని తిరిగి పెదవలసలో ఏర్పాటు చేయాలని కోరారు . అనంతగిరి మండలం కోనాపురం గ్రామానికి చెందిన ఎస్.నగేష్ కోనాపురం మెయిన్ రోడ్డు నుండి వంటల మామిడి గ్రామం మీదుగా బొండ్యాగుడ గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు . ఈ కార్యాక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు , డి ఎఫ్ ఓ వినోద్ కుమార్ , పి ఏ ఓ కె.ఝాన్సి లక్ష్మి , జిల్లా వైద్యాధికారి డా . బి . సుజాత , అదనపు జిల్లా వైద్యాధికారి డా . కె . లీలా ప్రసాద్ , ఐటిడి ఏ పరిపానాధికారి హేమలత తాహశీల్దారులు , వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం

**పాడేరు/(చింతపల్లి), (విశాఖ సమాచారమ్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో స్థానిక ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆగష్టు 13న నిర్వహించే "జాతీయ లోక్ అదాలత్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి రెడ్డి ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల వారి ఉత్తర్వుల మేరకు ఆగష్టు 13వ తేదీన చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా.. రాజీ పడదగిన అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులను ఇరు పార్టీల కక్షిదారులు అంగీకరయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులను లోక్?అదాలత్?లో పరిష్కరించుకోవాలన్నారు. రాజీ పడదగిన అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులను ఇరు పార్టీల కక్షిదారులు అంగీకరయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. కోర్టులకు హాజరయ్యే వారు కోవిడ్ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. కేసులు పరిష్కరించుకోవాలనే కక్షిదారులు పోలీసులను, సంబంధిత న్యాయవాదులను, జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. లోక్? అదాలత్ ద్వారా సమయాన్ని, డబ్బులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపారు. చాలా మంది ఉత్సాహంగా లోక్? అదాలత్?లో కేసుల పరిష్కారానికి వస్తున్నారని ఇలాగే కక్షిదారులు ముందుకొచ్చి రాజీ కుదుర్చుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశమని, కొయ్యూరు, మంప, సీలేరు, జీకేవీధి, చింతపల్లి, అన్నవరం పోలీస్ స్టేషన్లలో మెజారిటీ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకునేలా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు.

# ఈ కె వై సి ఆగస్టు 31 కి పూర్తి చెయ్యండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ యస్ బి యస్ నంద్ శుక్రవారం పాడిరు జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో ఎరువుల డీలర్లు. పిఎసిఎస్ సెక్రటరీలు మరియు పాడేరు రెవిన్యూ డివిజన్ లో గల వ్యవసాయ సహాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు . జిల్లా వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ , జిల్లలో సేంద్రియ వ్యవసాయం సాగులో ఉన్నందున వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పంటలను పరిశీలిస్తూ రైతులకు దిగుబడులు పెరిగేలా సూచనలు ఇవ్వాలని కోరారు . అవసరమైన మేరకు మాత్రమే ఎరువుల వినియోగం జరిగేలా చూడాలని రైతు భరోసా కేంద్రాలలో తగిన ఎరువుల నిల్వలు ఉండేలా జాగ్రత్త వహించ వలసినది గా ఆదేశించడం అయినది . ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు అవసరమైన చోట్ల ఎరువుల సరఫరా చేయాలనీ కోరారు . ఖరీఫ్ 2022 సంవత్సరం కు గాను ఈ క్రాప్ బుకింగ్ ఆగష్టు 31 లోగా పూర్తిచేయవలసినదిగా ఆదేశములు ఇవ్వటం జరిగినది . ఈ క్రాప్ చేయునప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది . రైతు భరోసా మరియు పి యం కిసాన్ పథకంలో ప్రతీ రైతు ఈ నెల 31 వ తారీకు లోపు తప్పనిసరిగా ఈ కె వై సి చేయించుకోవలసినదిగా కోరడమైనది . వ్యవసాయ అధికారులు రైతులందరికి ఈ కె వై సి అయ్యేటట్లు చర్యలు తీసుకోవలసినది గా ఆదేశించడం అయినది . మరియు పొలంబడి , జాతీయ ఆహార భద్రత , పంట కొత్త ప్రయోగాలు , సున్నా వడ్డీ పంట రుణాలు , వ్యవసాయ యాంత్రీకరణ వై యస్ ఆర్ ఉచిత పంటల భీమా తదితర అంశాలపై సూచనలు ఇవ్వుట జరిగినది . జిల్లలో వ్యవసాయ అధికారులు అందరు తప్పని సరిగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను పారదర్శకంగా రైతులకు అందేలా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడం అయినది . విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు . 4%+ 3.1 ఉుజు%21 32 % ఈ సమావేశమునకు జిల్లా వ్యవసాయ అధికారితో పాటు జిల్లా మేనేజర్ మార్క్ ఫెడ్ రమేష్ డిప్యూటీ . జనరల్ మేనేజర్ డీసీసీబీ , జిల్లా సహకార అధికారి మరియు పాడేరు రెవిన్యూ డివిజన్ లో గల వ్యవసాయ సహాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులు , ఇతర సిబ్బంది హాజరవటం జరిగినది.

# కాపు నేస్తం ద్వారా 3,38,792 మందికి లబ్ధి



**శ్రీకాకుళం:** వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ కాపు నేస్తం ఆర్థిక సహాయాన్ని కాకినాడ జిల్లా గొల్లప్రోలులో శుక్రవారం సీఎం వైఎస్ జగన్ కంప్యూటర్‌లో బటన్ నొక్కి రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,38,792 మంది పేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ.508.18 కోట్ల ఆర్థిక సాయం జమ చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట సీనియర్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణ దాస్, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాటకర్, జడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయ, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్పర్సన్ రాజాపు హైమావతి తదితరులు పాల్గొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల పేద అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ కాపు నేస్తం అమలు చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాల్లో ఎక్కడా వివక్ష, అవినీతికి తావులేకుండా అర్హత ఉంటే చాలు.. మంజూరు చేస్తున్నారు. కులం, మతం, రాజకీయాలు, పార్టీలు చూడము అని సీఎం వైఎస్ జగన్ ప్రతి సమావేశంలో చెబుతూ.. అదే ఆచరిస్తున్నారు. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15 వేల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75,000 ఆర్థిక సాయం అందిస్తున్నారు.

# జిల్లాలోని అక్క చెల్లెళ్లకు రూ.25.14 కోట్లు కాపు నేస్తం లబ్ధి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వై.యస్.ఆర్. కాపు నేస్తం పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం శుక్రవారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు నుంచి ఆయన ప్రారంభించారు. మూడవ విడతగా వై.యస్.ఆర్. కాపు నేస్తం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,38,792 మంది పేద అక్క చెల్లెమ్మలకు రూ. 508.18 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి డిబిటి ద్వారా బటన్ నొక్కి గొల్లప్రోలు నుండి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కాపు నేస్తం చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్.ఆర్. కాపు నేస్తం కింద జిల్లాలో 16,762 మంది లబ్ధిదారులకు రూ 25.14 కోట్లు అందించడం జరిగిందన్నారు. కాపు తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన, 45 నుంచి 60 సం.ల వయసు గల మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ యేటా రూ.15 వేలు చొప్పున ఐదేళ్లకు రూ.75 వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. మొదటి విడతగా 2020 జూన్ 24న 17,274 మందికి రూ.25.91 కోట్లను, రెండవ విడతగా 2021 జూలై 22న 14, 973 మందికి రూ.22.46 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కే. రాజేశ్వరి, అనకాపల్లి ఎంపీపీ జి.సూరి బాబు బీసీ కార్పొరేషన్ ఏఈఓ రమణమ్మ, ఏబిసిడబ్ల్యూఓ సురేష్, లబ్ధిదారు లైన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన శ్రావణమాసం శోభ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రావణమాసం సందర్భంగా పట్టణంలో పలు అమ్మవారి దేవాలయాల్లో అమ్మవార్లను ఆలయ నిర్వహకులు ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గవరపాలెంలో కొలువైన శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకారం చేసి కుంకుమ పూజలు నిర్వహించారు, శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి ఆలయానికి తరలివచ్చి అమ్మవారినిదర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాబాయి, ఆలయ అర్చకుడు కామేశ్వరరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రావణమాసం సందర్భంగా గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారు, శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయానికి శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం,పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# అశ్వగంధ చూర్ణం ఉపయోగాలు

**స్వచ్ఛమైన అశ్వగంధ తయారీ విధానం -**

మెట్టభూములు మరియు అడవులలో లభ్యమగు మంచి ముదురు పెన్నేరు గడ్డలను తెచ్చి మట్టి , ఇసుక , దుమ్ము వంటి వ్యర్థపదార్థాలు లేకుండా శుభ్రపరచుకొని నీడ యందు ఎండించవలెను . పూర్తిగా ఎండిన తరువాత కత్తితో ముక్కలుగా కొట్టి ఒక గిన్నెలో వేసి అవి మునుగునంత వరకు దేశి ఆవుపాలు పోసి సన్నటిసెగపైన పాలు ఇగురునంత వరకు ఉడికించవలెను . అలా ఉడికించిన తరువాత గడ్డలను బాగుగా ఎండించవలెను . ఆ దుంపల యందు తడి పూర్తిగా ఆరిపోయేంత వరకు ఎండించవలెను . లేనిచో ఆ దుంపలకు బూజు పట్టును . ఇలా పూర్తిగా ఎండిన దుంపలను మరలా ఉడికించి ఎండించవలెను . ఇలా మొత్తం 11 సార్లు చేసి ఆ తరువాత బాగుగా ఎండించి చూర్ణం చేసి వస్త్రగాలితం చేసుకుని వచ్చిన మెత్తటి చూర్ణాన్ని తడి తగలకుండా జాగ్రత్తగా నిలువచేసుకోవలెను .

**మోతాదు -** 2 నుంచి 3 గ్రాముల మోతాదులో ఉదయము మరియు సాయంత్రం భోజనానికి అరగంట ముందు ఆయా సమస్యను బట్టి వైద్యులు సూచించిన అనుపానంతో వాడవలెను .

అశ్వగంధ 7 సార్లు శుద్ది చేయవలెను అని చెప్పుదురు . 11 సార్లు శుద్ది చేసిన ప్రశస్తముగా ఉండును . మరియు బలంగా పనిచేయును .

**ఔషధోపయోగాలు-** శరీరానికి అమితమైన బలాన్ని ఇచ్చును. శుష్కించు శరీరం కలవారు దీనిని వాడుట వలన శరీరానికి కండపట్టి బలంగా తయారగుదురు .

నిద్రలేమితో బాధపడువారికి ఈ అశ్వగంధ అత్యంతద్భుతముగా పనిచేయును . అశ్వగంధ ప్రధానముగా నరాల మీద పనిచేసి నరాలకు బలాన్ని చేకూర్చును . దీనిని వాడుట వలన ప్రశాంతమైన నిద్ర లభించును .

క్షయరోగముతో ఇబ్బంది పడువారికి ఇది అత్యంత బలవర్ధకమైనది . ఊపిరితిత్తులకు బలాన్ని చేకూర్చుటయే కాక శరీర రోగనిరోధక శక్తి పెంచుటలో అత్యంత వేగముగా పనిచేయును .

విరిగిన ఎముకలు త్వరగా కట్టుకొనుటకు ఈ అశ్వగంధ బాగుగా పనిచేయును .

స్త్రీలు మరియు పురుషలలో కలుగు వంధ్యదోషాలను నివారించును .

రక్తము నందలి దోషములను పోగొట్టును .

కీళ్లనొప్పులు నుంచి ఉపశమనం కలిగించును .

నాడీవ్యవస్థ కు చెందిన వ్యాధుల పైన బాగుగా పనిచేయును .

పక్షవాతం మొదలగు వాతవ్యాధుల యందు దీని పనితీరు అద్భుతముగా ఉంటుంది .

మెదడులోని న్యూరాన్ల పైన దీని ప్రభావం ఉంటుంది. దీనిని వాడుట మూలన మెదడు చురుకుగా పని చేయును . జ్ఞాపకశక్తి మెరుగుపడును .

అగ్నిమాంద్యము , మలబద్ధకం నివారించును .

బాలింతలకు వచ్చు సూతికారోగము నివారించును .

శరీరంలోని టాక్సిన్స్ బయటకి పంపి శరీరాన్ని శుద్ధి చేయును .

కఫ సంబంధ దోషములైన శ్వాస ( ఆయాసం ) , శోష మొదలైన వాటిని నివారించును .

గ్రంధి సంబంధ రోగాలు ఉదాహరణకి థైరాయిడ్ వంటి వాటిపై అమోఘముగా పనిచేయును .

గుండెసంబంధ సమస్యల కలవారు అశ్వగంధ వాడవలెను .

కొంతమంది పిల్లలు శారీరకంగా ఎండుకుపోయి ఉంటారు. అటువంటివారికి తేనె అనుపానంగా ఈ అశ్వగంధ చూర్ణమును ఇచ్చిన మంచి కండపట్టి పుష్టిగా తయారగుదురు .

వృద్ధాప్యము నందు వచ్చు సమస్యలను ఎదుర్కోవడానికి అశ్వగంధ నిత్యము సేవించవలెను .

స్త్రీల శారీరక బలహీనతని పోగొట్టును . ప్రదర రోగములను నివారించును .

మూర్చరోగులకు ఇది వరం వంటిది .

స్త్రీలలో కలుగు బహిష్టు సంబంధ సమస్యలను నివారించును .

స్త్రీ మరియు పురుషులలో హార్మోన్స్ మీద ఇది చాలా అద్భుతముగా పనిచేయును .

కరోనా చికిత్సలో కూడా ఇది చాలా అద్భుతముగా పనిచేసింది . నేను ఎంతో మంది రోగులకు ఇచ్చాను . కరోనా నుంచి కోలుకొనిన తరువాత వచ్చే దుష్ప్రభావాలనుంచి కాపాడుకోవడానికి ఇది వాడుట అత్యుత్తమం .

మీకు ఇక్కడ మరొక్క ముఖ్యవిషయం చెప్పవలెను . నేను మామూలుగా ఆయుర్వేద షాపుల్లో దొరికే శుద్ధిచేయని మామూలు అశ్వగంధ చూర్ణము ఉపయోగించినప్పటికంటే నేను పాలల్లో ఉడకబెట్టి తయారుచేసిన అశ్వగంధ చూర్ణం వాడుట వలన ఫలితాలు అతి తక్కువ సమయములో వేగముగా ఫలితాలు వచ్చాయి . ఈ అశ్వగంధ చూర్ణం వాడువారు పాలు , పెరుగు , వెన్న , పప్పు తరచుగా వాడవలెను . తాంబూలం , మద్యము , కర్బుజా పండు , పనసపండు , చల్లనినీరు , చద్ది అన్నం నిషిద్ధం.

# శుభాల మాసానికి స్వాగతం!



సకలదేవతలకు ప్రీతికరమైంది శ్రావణమాసం. ప్రతి రోజూ పండుగలా ఆడపడుచులు సంతోషంగా ఉండే మాసం. కలియుగదైవం శ్రీవేంకటేశ్వరుడు జన్మించిన శ్రవణానక్షత్రం సమీపంలో చంద్రుడు సంచరిస్తాడు. కాబట్టి ఈ మాసానికి శ్రావణమాసమని పేరు వచ్చింది. ఈ మాసంలో వచ్చే ముఖ్యమైన పండుగలు, వాటి వైశిష్టం చాలా ఉంది. లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ నెలలో రోజూ ఉదయం, సాయంత్రం మహిళలు దీపారాధన చేస్తే దీర్ఘసుమంగళీయోగం, అష్టైశ్వర్యాలు లభిస్తాయి. తిథులతో సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్యరోజుల్లో కూడా పండుగలు, పూజలు చేసే అత్యంత శుభప్రదమైనమాసం కూడా ఇదే.

శ్రావణమాసాన్ని నభో మాసం అని కూడా అంటారు. నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే పవిత్రమైనవి. ఈ మాసంలోని ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగచతుర్థి, గరుడపంచమి, పుత్రాదాఏకాదశి, దామోదరద్వాదశి, వరాహజయంతి ఇలా అనేక పండుగలు వస్తాయి. ఈ మాసంలో ఇల్లు,ఆలయాలు భగవన్నామస్మరణతో మారుమ్రోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఏ కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుంది. వివాహాలు, నోములు, వ్రతాలు, పూజలు,శుభకార్యాలతో సందడిగా ఉంటుంది. ఈ మాసంలోని ప్రతి శుక్రువారం మహిళలు మహాలక్ష్మిలా అలంకరించుకుని తమకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రాసాదించాలని సముద్రతనయకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

పాలసముద్రమథనంలో ఉద్భవించిన హాలాహలాన్ని పరమశివుడు శ్రావణ మాసంలోనే సేవించి నీలకంఠుడిగా లోకాన్ని ఉద్ధరించాడు. ఈ మాసంలో ఒక్కో దేవతను పూజిస్తారు. సోమవారాల్లో శివుడికిఅభిషేకాలు, మంగళవారం గౌరీవ్రతం, బుధవారం విఠలుడికి పూజలు, గురువారం గురుదేవుని ఆరాధన, శుక్రవారం, లక్ష్మీ తులసిపూజలు, శనివారం హనుమంతుడు, శ్రీవేంకటేశ్వరుడు, శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. వీటితోపాటు, గరుడపంచమి, పుత్రదైకాదశి, వరలక్ష్మీవ్రతం, రాఖీ పౌర్ణమి, రుషిపంచమి, గోవత్సబహుళ, శ్రీకృష్ణాష్టమి, పోలాల అమావాస్య లాంటి పండుగలు ఈ మాసంలోనే వస్తాయి.

శివుడికి శ్రావణమాసం అత్యంత ప్రీతికరమైంది. ఈ మాసంలో వచ్చే సోమవారం నాడు ఆవుపాలు, పెరుగు, చక్కెర,నెయ్యి,తేనె లాంటి పంచామృతాలతో శివుడికి అభిషేకంచేస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. బిల్వపత్రాలు,ఉమ్మెత్త,కలువ, తుమ్మిలాంటి ఇష్టమైన పుష్పాలతో ఈశ్వరారాధన చేస్తారు.

శుభమంగళాలు పలికే మంగళవారానికి ప్రత్యేకత ఉంది. ఈ రోజున గౌరీదేవిని పూజిస్తారు. పసుపుముద్దను తయారుచేసి కుంకుమ,పూలు అక్షింతలతో పూజలు నిర్వహిస్తారు. కొత్తగా వివాహమైన మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. మంచి భర్త లభించాలని అవివాహితులు, తమ వైవాహికబంధం సజావుగా సాగాలని వివాహితులు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు.

శ్రావణమాసం మొదలైన నాలుగోరోజునే వచ్చే పండుగ నాగపంచమి. శివుడి ఆభరణమైన నాగేంద్రుడిని పూజించడం హైందవ ఆచారం. పాలు, మిరియాలు, పూలతో నాగదేవతను పూజిస్తారు. వెండి,రాగి,రాతి,చెక్కలతో చేసిన నాగపడగలకు భక్తులు అభిషేకం చేస్తారు.

సంతానం లేని వారు భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్ల ఏకాదశిరోజున ప్రత్యేకపూజలు చేసి, ఉపవాసం ఉంటే మంచి సంతానం కలుగుతుంది. అందుకే దీన్ని పుత్రదాఏకాదశి అన్నారు.

శ్రావణమాసంలోని పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మీవ్రతాన్ని చేస్తారు. నవవధువులతో తొలిశ్రావణంలో ఈ వ్రతాన్ని తప్పనిసరిగా చేయిస్తారు. వరాలిచ్చే దేవత వరలక్ష్మీవ్రతం వల్ల భర్తలకు ఆరోగ్యం, పరిపూర్ణ ఆయుష్షు కలుగుతాయని విశ్వాసం.

శ్రావణం చంద్రుడిమాసంకూడా. చంద్రుడు మన:కారకుడు. అంటే సంపూర్ణంగా మనస్సు మీద ప్రభావం చూపేమాసం. ఈ మాసంలో రవి సంచరించే నక్షత్రాల ప్రభావం చంద్రుని మూలంగా మన మీద ప్రభావం చూపుతాయి. చంద్రునిచార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించి, మంచి కలిగించడానికి, ధర్మాచరణాలను పండుగగా ఆచరించడం నియమం. మనస్సు మీద మంచి ప్రభావం ప్రసరించి పరమార్థంవైపు మళ్లించి మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వల్ల కలిగే అస్తవ్యస్త అనారోగ్యాలనుంచి తప్పించుకోవడానికి, మంచి ఆరోగ్యాన్ని పొందడమే శ్రవణమాసంలో వచ్చే పండుగలలోని ఆచారాల ముఖ్యోద్దేశం.

# "వై.యస్.ఆర్ కాపునేస్తం" లబ్ధి సాయం విడుదల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వై.యస్.ఆర్ కాపు నేస్తం పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా మూడవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా గొల్లప్రోలు నుండి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,38,792 మందికి గాను 508 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 7169 మంది కాపు మహిళలకు వైఎస్ఆర్ కాపు నేస్తం పథకంకింద రూ. 10.75 కోట్లు లబ్ధి చేకూరింది.

కాగా వై.యస్.ఆర్ కాపు నేస్తం లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్దిదారులకు మంజూరైన రూ. 10,75,35,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్దిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, డీసీఎంఎస్ ఛైర్పర్సన్ పల్లా చినతల్లి, సాంఘిక సంక్షేమ శాఖ జే.డి రమణ మూర్తి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి కే.శ్రీదేవి, ఇతర అధికారులు, కాపు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ వ్యక్తి ఆర్థిక, సమాజికాభివృద్ధికి దోహద పడుతున్నాయి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి వ్యక్తి ఆర్థిక సమాజభివృద్ధి కి దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పేర్కొన్నారు.అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలతో పాటు కలిసి గ్రామంలో గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని, వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ వారి వద్దనుంచి దీవెనలు స్వీకరిస్తున్నారు.బలిజిపేట రూరల్: వెంగాపురం సచివాలయం పరిధిలో 2వ రోజు ఉదయం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను చేపట్టడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ గులిపిల్లి అమ్మడమ్మ, ఎంపీటీసీ సభ్యులు గులిపిల్లి మురళి, వైసీపీ సీనియర్ నాయకులు కిళ్ళాడ గోపి, నాయుడు, యామల దాసు, గ్రామ నాయకులు ఘనంగా పూల మాలలుతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికి బిసి కాలనీ వద్ద నుంచి ర్యాలీగా వెళ్లి మేరీ మాత విగ్రహం వద్దకు చేరుకుని పూల మాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం బిసి కాలనీ ప్రధాన వీధి వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగినది.ఎమ్మెల్యే గడపగడపకు వెల్లి కుటుంభంలో ప్రతీ ఒక్క సభ్యులను ఆప్యాయంగా పలకరించి మన సీఎం వైయస్ జగనన్న నాయకత్వంలో మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని తెలియచేయడంతో పాటు ప్రతీ గడపలో అయా కుటుంబ సభ్యులు పొందుతున్న పథకాల వివరాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన కరపత్రాన్ని స్వయానా ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేసి మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని దీవించాలి అని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పి మురళి కృష్ణ, మండల సీనియర్ నాయకులు బండారు సత్యన్నారాయణ మూర్తి, తప్పిడ ప్రసాద్, గుడివాడ జగన్, అల్లు మహేశ్వరరావు, జీ కృష్ణమూర్తి,మాజీ జెడ్పీటీసీ పాలూరు నారాయణరావు, ఏఎంసి డైరెక్టర్ బి కృష్ణమూర్తి, సర్పంచ్లు రంబ శ్రీనివాసరావు, కురిటి వెంకటరమణ, నగిరి పాపారావు, వై జాను, ఎంపీటీసీ సభ్యులు సంబాన భాస్కరరావు, అలజంగి రాజ్ మోహన్, జీ శంకర్రావు, పిఏసిఎస్ చైర్మన్ జీ పకీరు నాయుడు, మండల అధికారులు ఎంపిడిఓ భాను మూర్తి, ఏపిఏం ఉమామహేశ్వరరావు, ఏపిఓ కేశవరావు, ఏఓ ఏం శ్రావణ్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు బండారు జ్యోతి బాబు, రౌతు రమణ, బొనంగి తమ్మినాయుడు, వెంపలి గురురాజు, సత్యవరపు వాసు, ఏ పోలినాయుడు, పి.ఎస్ఆర్పి నాయుడు, గుడుపూరు తిరుపతి, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1వ వార్డు బంగ్లామెట్ట లో గడప గడపకు మన ప్రభుత్వం కి విశేష స్పందన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): చిట్టి వలస 1 వ వార్డు బంగ్లామెట్ట లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో బాగంగా శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ప్రజలు అడుగు అడుగున సాదర స్వాగతం పలికారు. అనంతరం కొండపేటలో ఇళ్ళు తిరిగి ప్రజలు వద్దకు వెళ్ళి సంక్షేమ పథకాలు కోసం అడిగితెలుసుకోవడం జరిగింది.

సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగగా డ్రైనేజీ వ్యవస్థ మరియు డ్రెయినేజీ కవర్స్ స్లాబ్స్ అడిగారు. జగనన్న కోలనీ ఇళ్ళు పస్ట్ పేజ్ లో మిస్స్ అయిన వారికి సెకండ్ పేజ్ లో ఇస్తామని అవంతి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 1వ వార్డు కార్పొరేటర్ అక్రమాని పద్మావతి, రామునాయుడు, కొప్పల రమేష్, కొప్పల ప్రభావతి, వెంపాడ వెంకట రమణ రెడ్డి, మధు నాయుడు, ప్రభాకర నాయుడు, ఉప్పాడ నాగేశ్వరరావు, పందరి విజయ్, జీరు వెంకట రెడ్డి, అధికారులు తహసీల్దార్ వేణుగోపాల్, జోనల్ కమీషనర్ వెంకట రమణ, సిటీ ప్లానర్ శ్రీలక్కి, మహాలక్ష్మి నాయుడు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# ప్రజల ప్రాణాలు కాపాడడమే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం



పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రజల ప్రాణాలను కాపడడమే ద్యేయం గా భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ద్యేయం అని అల్లూరి సీతారామరాజు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమేల రాజు అన్నారు,శుక్రవారం బూస్టర్ దోసు కోవిడ్ వ్యాక్సిన్ నేషన్ వేసుకున్న ఆయన పాత్రికేయులు తో మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం దేశంలోనే వ్యాక్సిన్ అందుబాటులో తీసుకురావడం జరిగింది.

థర్డ్ వేవ్ కరోనా వైరస్ ప్రభావం చూపే అవకాశం ఉంటుందని, భారత నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందు చూపుతో బూస్టర్ డోస్ ప్రతీ ఒక్కరూ వేసుకోవాలని భారత ప్రధాని సూచించడం జరిగింది.

థర్డ్ వేవ్ కరోనా వైరస్ దేశంలో అక్కడక్కడ ప్రభావం చూపుతున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, శరభన్నపాలెంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు బూస్టర్ డోస్ వేసుకుని, ప్రజలంతా థర్డ్ వేవ్ కరోనా వైరస్ బారిన పడకుండా ఉండాలంటే, ఈ బూస్టర్ డోస్ తప్పనిసరిగా వేసుకోవాలని ఈ సందర్భంగా అరిమెల రాజు గుర్తు చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే అవంతితో జ్యూట్ మిల్ ఐక్య కార్యాచరణ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అవంతి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు, విశాఖ జిల్లా లేబర్ కమీషనర్ రామారావు, పి. ఎఫ్. అధికారులు తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్మికులకు రావాల్సిన బకాయిలు కోసం కార్మిక సంఘాలు పలు పెండింగ్ సమస్యల వినతిపత్రం అందజేశారు. జె సి ఎల్ మాట్లాడుతూ ఇవన్ని మా దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి యజమాని ని పిలుస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ 90%కార్మికులకు డబ్బులు ఇప్పించాము. మిగతా కార్మికులందరికీ యూనియన్ నాయకులు,,తో పాటు నేను వచ్చేవారం యజమాని బజోరియ ని రప్పించి వచ్చే నెలాఖరు నాటికి మిగతా కార్మికులకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని చెప్పి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికులకు,,ప్రజలందరికీ , అందుబాటులో ఉంటానని ఇంచార్జి మహేష్ ఉంటారని చెప్పారు..

ఈ సమావేశంలో కాకర్లపూడి వరహాలారాజు,చిల్ల వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, మునకాల ఆదినారాయణ,వేముల అప్పలరెడ్డి, మద్దిల దేవుళ్ళు, సాడి అచ్చారావు, నరవ రామారావు, చిల్ల గణేష్ రెడ్డి, చిల్ల రామ్ పైడయ్య రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.







Ministry of Culture
Govt. of India

RASI CARES

Azadi Ka Amrit Mahotsav

## ఆహ్వానం

# ఆంధ్ర మహాభారత అవతరణ సహస్రాబ్ది, నన్నయ సహస్రాబ్ది మహోత్సవాలు

## విశాఖపట్నం

## 30 జూలై, 2022

**వై.వి.యస్. మూర్తి ఆడిటోరియం**
ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్నం



## కార్యక్రమం

**ప్రారంభ సభ :** (ఉ॥ 9:30 గం॥ల నుండి)

ప్రారంభకులు : శ్రీ పైడా కృష్ణప్రసాద్ గారు (పైడా విద్యాసంస్థలు)
అధ్యక్షులు : ప్రాచార్య కోలవెన్ను మలయవాసిని గారు
ముఖ్య అతిథి : డా॥ సూరపనేని విజయకుమార్ గారు (విజయ్ నిర్మాణ్ సంస్థ)
గౌరవ అతిథి : శ్రీమతి వై.వి. అనూరాధ గారు, IAS (Rtd)
ఆచార్య ఎ. అనూరాధ గారు, Head, Music & Dance Dept A.U
సభా పరిచయం : డా॥ కె. సుహాసిని ఆనంద్ గారు
సంచాలకత్వం : ఆచార్య కందాళ కనకమహాలక్ష్మి గారు

**సాహిత్య ప్రసంగాలు –** (ఉ॥ 10 గం॥ నుండి మ॥ 1 గం॥ వరకు)

**ముఖ్య అతిథి :** ప్రొఫిసర్ పి. జార్జ్ విక్టర్ గారు
పూర్వ వైస్ చాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం
**అధ్యక్షులు :** ప్రాచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు
**వక్తలు :** ప్రాచార్య కోలవెన్ను మలయవాసిని గారు
డా॥ డి.వి. సూర్యారావు గారు
డా॥ చప్పా సూర్యనారాయణ గారు (విజయనగరం)
ఆచార్య అయ్యగారి సీతారత్నం గారు
ప్రాచార్య నడుపల్లి శ్రీరామరాజు గారు

**భోజన విరామం** మ॥ 1 గం॥ నుండి మ॥ 3 గంటల వరకు :

**కవి సమ్మేళనం** (మ॥ 3 గం॥ నుండి సా॥ 4 గం॥ల వరకు)

అధ్యక్షులు : "మధురకవి" బులుసు వెంకటేశ్వర్లు గారు (చిట్టివలస)
పాల్గొను కవులు : శ్రీ రసరాజు గారు, తణుకు
శ్రీ సందీప్ శర్మ గారు
డా॥ రత్నాకరం రాము గారు, నరసరావుపేట
శ్రీ తుంబలి శివాజి గారు, పార్వతీపురం
శ్రీమతి కన్నేపల్లి వరలక్ష్మి గారు
శ్రీ ఉపద్రష్ట సర్వమంగళేశ్వర శాస్త్రి గారు
శ్రీ మంగు శివరామప్రసాద్ గారు
శ్రీ ఉపాధ్యాయుల గౌరీశంకరరావు గారు
శ్రీ శేఖరమంత్రి ప్రభాకరరావు గారు
శ్రీ నందిరాజు విజయకుమార్ గారు (బాపట్ల)

**"ఆంధ్ర మహాభారత అవతరణ"** – రూపకం (సా॥ 4 గం॥ నుండి సా॥ 5.30 గం॥ వరకు)

సూత్రధారి : శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి గారు

1. ప్రాచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు – రాజరాజ నరేంద్రుడు
2. డా॥ పేరి రవికుమార్ గారు – నన్నయ భట్టు
3. శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తిగారు – నారాయణ భట్టు
4. శ్రీ తాతా సత్య సందీప్ శర్మ గారు – పావులూరి మల్లన
5. శ్రీ పరవస్తు ఫణిశయన సూరి గారు – అధర్వణాచార్యులు

**సాంస్కృతిక కార్యక్రమం** (సా॥ 5.30 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు)

నన్నయ కవీంద్ర – ఏకపాత్ర: కళారత్న డా॥ మీగడ రామలింగస్వామి గారు
(సా॥ 6 గం॥ నుండి సా॥ 6.20 గం॥ వరకు)

**సాయంత్రం సభ** (సా॥ 6.30 గం॥ నుండి) :

ముఖ్య అతిథి
**డా॥ కంభంపాటి హరిబాబు గారు**
His Excellency the Governor of Mizoram

అధ్యక్షులు
**ఆచార్య జి.యస్.ఎన్. రాజు గారు**
వైస్ చాన్సలర్, సెంచ్యూరియన్ విశ్వవిద్యాలయం, విశాఖపట్నం

విశిష్ట అతిథులు
**శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు**
చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానములు
**గౌ॥ శ్రీమతి రోజా సెల్వమణి గారు**
ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు

గౌరవ అతిథులు
**పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానంద గారు**
శ్రీపీఠం, కాకినాడ
**శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారు,**
పార్లమెంట్ సభ్యులు

ప్రత్యేక అతిథులు
**శ్రీ జి. హరనాధ్ గారు** IRS
పోర్ట్‌ట్రస్ట్ చైర్మన్, పరదీప్ (ఒరిస్సా)
**శ్రీ ఎ. రాజమౌళి గారు** IAS
ఉత్తరప్రదేశ్
**డా॥ లక్ష్మి షా గారు** IAS
జి.యమ్.సి కమీషనర్, విశాఖపట్నం
**శ్రీ సిహెచ్. శ్రీకాంత్ గారు** IPS
పోలీస్ కమీషనర్, విశాఖపట్నం

ఆత్మీయ అతిథులు
**ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి గారు,**
వైస్ చాన్సలర్ ఆంధ్ర విశ్వవిదాయలం విశాఖపట్నం
**శ్రీ సీతంరాజు సుధాకర్ గారు**
చైర్మన్, ఎ.పి. బ్రాహ్మణ కార్పోరేషన్
**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు,**
Ex-MLA
**శ్రీ సి. మావూరి వెంకటరమణ గారు**
CMR Group
**శ్రీ సోమరాజు గారు**
గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్, విశాఖపట్నం
**శ్రీ ఆచార్య వి. బాలమోహన్‌దాస్ గారు**
మాజీ వైస్ చాన్సలర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
**శ్రీ చెరువు రామకోటయ్య గారు**
భాజాపా నాయకులు
**మా శర్మ గారు**
సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్

## కమిటీలు

**అధ్యక్షులు :** ప్రాచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు
ప్రాచార్య కోలవెన్ను మలయవాసిని గారు
శ్రీమతి పి. సీతామహాలక్ష్మి గారు (చైర్ పర్సన్, రాసి కేర్స్)
**ఉపాధ్యక్షులు :** డా॥ డి.వి. సూర్యారావు గారు, శ్రీ కొమరగిరి ఆనంద్ గారు
ప్రాచార్య నడుపల్లి శ్రీరామరాజు గారు
**నిర్వాహకులు :** డా॥ కె. సుహాసిని ఆనంద్ గారు, శ్రీ పాలగుమ్మి రాజగోపాల్ గారు

**గౌరవ సలహా మండలి**

డా॥ జి. రఘురామారావు గారు
శ్రీ డి. వరదారెడ్డి గారు
శ్రీ మల్లాజోశ్యుల కృష్ణకుమార్ గారు
"ప్రసన్న భారతి" సర్వేశ్వరరావు గారు
ఆచార్య ప్రమాగ సుబ్రహ్మణ్యం గారు
శ్రీమతి శార్వాణి దూర్వాసుల
శ్రీ కాకరపర్తి సత్యనారాయణ మూర్తి గారు
డా॥ యమ్. విజయగోపాల్ గారు
డా॥ ఇవటూరి వెంకటరావు గారు
శ్రీ పి.శ్రీనగేష్ గారు (USA)
శ్రీ జె.వి.యస్.ఎన్. మూర్తి గారు
శ్రీమతి అన్నంరాజు రమాదేవి గారు
డా॥ కూటికుప్పల సూర్యారావు గారు
శ్రీ కొమరసు సుబ్రహ్మణ్యం గారు
శ్రీ జి. పవన్ కుమార్ గారు
శ్రీ టి.యస్.ఆర్. ప్రసాద్ గారు
ఆచార్య జెర్రా అప్పారావు గారు
శ్రీ అడివి కేశవరావు గారు

**కార్య నిర్వాహక వర్గం**

శ్రీ భాగవతుల శంకర్‌నీలు గారు
డా॥ కె. రత్నశేఖర్ గారు
శ్రీ బాదంగీర్ సాయి గారు
డా॥ వాయునందన్ రావు గారు
శ్రీ పి. కళ్యాణ్‌రామ్ గారు (USA)
శ్రీ కె. హరీష్ గారు (USA)
శ్రీ జయంత్ రమణమూర్తి గారు
శ్రీ నూకల సూర్యప్రకాశ్ గారు
శ్రీ మేడా మస్తాన్‌రెడ్డి గారు
శ్రీ దశిక శ్రీనివాస్ గారు

**సంస్థలు :**

విశాఖ సాహితి సాంస్కృతిక సమితి
విశాఖ రసజ్ఞ వేదిక
సంస్కార భారతి
రంగసాయి నాటక సంఘం
క్రియేటివ్ కామెడి క్లబ్

## రాసి కేర్స్ సంస్థ

రాసికేర్స్ సంస్థ ఎన్నో సంవత్సరాలుగా సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలను, కళ-సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఆంధ్ర సాహిత్య భాగ్య విధాత నన్నయభట్టారకుడు. ఆ మహాకవిని ఆదరించి ఆంధ్ర మహాభారత రచనకు ప్రేరేపించిన మహారాజు రాజరాజనరేంద్రుడు. రాజరాజనరేంద్రుని పట్టాభిషేకం, నన్నయ ఆంధ్రమహాభారత అవతరణకు శ్రీకారం ఈ రెండూ జరిగి ఈ 2022 సంవత్సరానికి వెయ్యి ఏళ్ళు పూర్తవుతుంది. ఈ చారిత్రాత్మక సహస్రాబ్ది ఉత్సవాల్ని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, "ఆజాది కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా రాసికేర్స్ సంస్థ మన రెండు తెలుగు రాష్ట్రాలలోను 2022 జూలై, ఆగస్టు నెలల్లో నిర్వహిస్తోందని మీకు సగర్వంగా తెలియచేస్తున్నాం.

23 జూలై 2022 (శనివారం) రాజమహేంద్రవరం
30 జూలై 2022 (శనివారం) విశాఖపట్నం
13 ఆగస్టు 2022 (శనివారం) హైదరాబాద్

గత 30 ఏళ్లుగా ఈ సంస్థ వారు ప్రసిద్ధ ఘట్టాలయిన గజేంద్రమోక్షము, రుక్మిణీకల్యాణం, ప్రహ్లాద చరిత్ర, వామనావతారము,ఆముక్తమాల్యద, మరియు మనుచరిత్రము మొదలయిన తెలుగు కావ్యాలను సంగీత భరితమైన ఆడియో అల్బమ్స్‌గా వెలువరించింది.అవి విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచాయి.
(Youtube Channel Palagummi Rajagopal లో వినవచ్చు.) ఈ సందర్భంగా ఒక చిరస్మరణీయమైన సంచిక (Souvenir) కూడా వెలువడుతుంది

**అందరికీ ఇదే మా ఆహ్వానం**

E-Mail : rasicaresngo@gmail.com, Ph : +91 9848019078, 9348522192

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.